

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

జగన్‌రెడ్డి ఇప్పటి వరకు 23 సార్లు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ వెళ్లారు. ఆయన పర్యటన వల్ల రాష్ట్రానికి ప్రత్యేకంగా చేకూరిన ప్రయోజనాలేమిటో ఇంత వరకు వెల్లడించలేదు. జగన్‌రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# అమూల్‌కు చిత్తూరు డెయిరీ ఆస్తులు.. క్విడ్ ప్రోకోలో భాగమే!

- కరెంటులేక జగన్ బటన్ పనిచేయడం లేదు!
- వారంరోజులైనా అమ్మఒడి డబ్బులు పడలేదేం?
- ప్రభుత్వ వేధింపులవల్లే దళిత సిఐ ఆనందరావు ఆత్మహత్య
- కోవూరును మాఫియాలకు అడ్డాగా మార్చిన ప్రసన్నకుమార్
- బుచ్చిరెడ్డిపాలెం బహిరంగసభలో యువనేత నారా లోకేష్

5,6

## ఫ్యాక్ట్ చెక్ కాదు ఫేక్ చెక్

ఫ్యాక్ట్ చెక్ పేరుతో జగన్ రెడ్డి కరపత్రిక అబద్ధాల 'సాక్షి' చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ.. వాస్తవాలను ప్రజల ముందుంచుతున్నాం. ఇక నుండి ప్రతి రోజు సాక్షి అసత్య, అభూతకల్పనలను కపట సాక్షి పేరుతో పాఠకుల ముందుకు తీసుకురాబోతున్నాం.

- వివరాలు 10వ పేజీలో..

జగన్‌కు ఓట్లేసిన దళితులే

## గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారు



జడ్జీలను తిట్టినా పట్టించుకోని పోలీసు అధికారులు.. ప్రతిపక్ష నాయకులను తిడితే పట్టించుకుంటారా?

- దళితులపై దారుణాలు గవర్నర్ దృష్టికి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

12

## పార్టీ నేత లాలం భాస్కరరావు మృతికి టీడీపీ అధినేత సంతాపం

వివరాలు 3వ పేజీలో..



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్ధం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

- వివరాలు 3వ పేజీలో..

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1933.2 కి.మీ. | 6-7-2023 నడిచిన దూరం: 16.1 కి.మీ. | యువగళం |
|---|---|---|---|

చైతన్యరథం

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్ధం



### మరోసారి ప్రకటించిన పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు
### ఓటమి భయంతోనే జగన్ ముందస్తుకు ఆరాటం

కాకినాడ (చైతన్యరథం) : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు టీడీపీ సిద్ధంగా ఉందని, ఇదే విషయాన్ని అనేకసార్లు తాను ప్రకటించానని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి ముందస్తుకు ఆరాటపడుతున్నారని అన్నారు. గురువారం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో ముందుస్తు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సైతం ఇప్పటికే అనేక వేదికలపై ప్రకటించారని, పొత్తులపై సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఏ సర్వే చూసినా వైసీపీ ఓటమి ఖాయమని చెబుతున్నాయని, ఫేక్ సర్వేలతో ప్రజల్ని మోసం చేయలేరన్నారు. రాజమండ్రి మహానాడు వేదికగా టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిందని, పూర్తిస్థాయి మేనిఫెస్టో రాబోయే రోజుల్లో విడుదల చేస్తామన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ టీడీపీ విడుదల చేసి పథకాలను ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్ర చేపట్టినట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బస్సు యాత్రకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమన్నారు.

#### స్వప్రయోజనాల కోసమే జగన్ ఢిల్లీ యాత్ర

"రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేసి తనపై ఉన్న కేసులు, బాబాయి హత్య కేసుల నుంచి తప్పించుకోవడం కోసమే ఢిల్లీ యాత్రలు చేస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఇప్పటికే 23 సార్లు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి జగన్... రాష్ట్రానికి సాధించిందేమిటో చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని అన్నారు. సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసు, తన అక్రమాస్తుల కేసుల్లో విచారణ వేగవంతమైన వెనువెంటనే ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ వెళ్లి ప్రత్యేక భేటీలు జరుపుతున్నారు.

జగన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనల వల్ల ఇప్పటివరకు సాధించింది ఏమిటో స్పష్టం చేయాలి. ఒక సీఎం ఢిల్లీ వెళ్లాలనుకుంటే.. ముందుగా పర్యటన వివరాలు, ఎవరెవరిని కలుస్తారు అనే విషయాలను స్పష్టం చేస్తారు. కానీ.. జగన్‌రెడ్డి ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా వివరాలన్నీ గోప్యమే. కేసుల గురించి, ముందస్తు ఎన్నికల కోసమే జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారని అందరూ భావిస్తున్నారు. దీనిపై ఎందుకు సమాధానం చెప్పరు? ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి కేంద్ర హోంమంత్రితో ఎందుకు రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రి బహిర్గతం చేయాలి." అని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రయోజనాల పట్ల జగన్‌రెడ్డికి ఎటువంటి చిత్తశుద్ధి లేదని, ఢిల్లీ వెళ్లినప్పుడల్లా పోలవరం, ప్రత్యేకహోదా వంటి అంశాల పరిష్కారానికి ప్రధాని, హోంమంత్రిని కలిశామంటూ మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేయడం తప్ప కొత్తగా ఒక్క ప్రాజెక్టుకు హామీ సాధించామని కానీ చెప్పింది లేదు. రాష్ట్రానికి ఇచ్చిన న్యాయబద్ధమైన హామీలపై నిలదీయకుండా నాలుగు గోడల మధ్య కలిసి ఒత్తిడి తెస్తున్నామంటూ మోసపూరిత డ్రామాను జగన్‌రెడ్డి కొనసాగిస్తున్నారు. " అని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ నేత లాలం భాస్కరరావు మృతికి టీడీపీ అధినేత సంతాపం

### కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించిన చంద్రబాబు

అమరావతి: అనకాపల్లికి జిల్లా యలమంచిలికి చెందిన తెలుగుదేశంపార్టీ నేత లాలం భాస్కరరావు మృతికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. భాస్కరరావు మృతిపార్టీకి తీరనిలోటు అని అన్నారు. కొద్దిరోజుల క్రితం గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న భాస్కరరావు కోలుకుంటున్నారు అనుకున్న సమయంలోనే ఇలా దూరం అవ్వడం తనను ఎంతగానో బాధించింది అన్నారు. జిల్లాలో కీలకనేతగా పార్టీ అభివృద్ధికి భాస్కరరావు నిరంతరం పనిచేశారని కొనియాడారు. భాస్కరావు సతీమణి భవానీకి ఫోన్ చేసి పరామర్శించారు. కుటుంబసభ్యులకు తన సానుభూతి తెలిపారు.

## పేదల ఇళ్లపై నిజాలు దాచి మాపై బురద వేస్తే సమాజం నమ్మదు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి: రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్లు కట్టిచ్చేస్తాం అనేది.... సీఎం జగన్ మోసాల పరంపరలో మరో భాగమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. అమరావతి ఆర్ 5జోన్‌లో ఇళ్ల నిర్మాణం పేదలపై ప్రేమ కాదని.... అమరావతిపై కక్ష అని ప్రజలందరికీ తెలుసు. మా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదలకు కట్టించిన లక్షల టిడ్కో ఇళ్లను నాలుగేళ్లుగా ఇవ్వని మీకు, పేదలపై ప్రేమంటే నమ్ముతారా? ఇంతెందుకు అమరావతి రాజధాని నగర పరిధిలో నిర్మించిన 5 వేలకు పైగా పేదల ఇళ్లను ఇన్నాళ్లు ఎందుకు పంపిణీ చేయలేదో చెప్పగలరా? సుప్రీంకోర్టు సూచనలు ఉన్నా...కేంద్రం అభ్యంతరాలు ఉన్నా..అన్నింటిని దాచిపెట్టి... మాపై బురద జల్లితే సమాజం నమ్ముతుందా అని గురువారం ట్విట్టర్‌లో అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.



మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# యువనేత లోకేష్‌కు కోవూరు ప్రజల బ్రహ్మరథం

## అడుగడుగునా యువనేత మహిళల నీరాజనాలు ◆ బుచ్చిరెడ్డిపాలెం బహిరంగసభకు పోటెత్తిన జనం

కోవూరు:కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర హోరెత్తుతోంది. 148వ రోజు యువగళం పాదయాత్ర కోవూరు నియోజక వర్గంలో జననీరాజనాల నడుమ కొనసాగింది. బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పోటె త్తారు. పట్టణంలోని వీధులన్నీ జనసంద్రంగా మారాయి. అడుగడుగునా ప్రజలు యువనేత లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారు. పాదయాత్ర ప్రారం భానికి ముందు చెల్లాయపాలెం క్యాంప్ సైట్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నారా లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నేతలు జవహర్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, దినేష్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలో లోకేష్‌కి ఘన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. లోకేష్‌ని చూసేందుకు మహిళలు, యువ కులు, వృద్ధులు భారీగా రోడ్లపైకి చేరుకున్నారు. చిరు వ్యాపారస్తులు, ప్రజల్ని ఆప్యాయంగా పలకరిం చిన యువనేత ఓపిగ్గా వారి సమస్యలు తెలుసు కున్నారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. చెత్త పన్ను, పెరిగిన విద్యుత్ ఛార్జీలు, రకరకాల పేర్లతో పన్నుల బాదుడు కారణంగా వ్యాపారాలు చెయ్యలేని పరిస్తితి



వచ్చిందని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పాలనలో పెంచిన పన్నులు అన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చారు. జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీల భారం కూడా తగ్గిస్తామని చెప్పారు. 148వరోజు యువనేత లోకేష్ 16.1 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1933.2 కి.మీ. మేర పూర్తయింది. శు క్రవారంనాడు యువగళం పాదయాత్ర నార్త్ అమలూరు వద్ద కావలి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.





## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### భూమిని కబ్జా చేసేందుకు చూస్తున్నారు

మాకు బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడలో 4.20 సెంట్ల భూమిఉంది. కళావంతుల కింద మాకు 150ఏళ్ల కిందట ఇచ్చారు. మా తాతల తరం నుండి పొలంలో సాగు చేసుకుంటున్నాం. 2022లో ఆ భూమి తమదంటూ వైసీపీ నేతలు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారు. మా అమ్మ, తమ్ముడు, నాపై తప్పుడు కేసులు పెట్టారు. కోర్టులో కేసు నడుస్తున్నా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అండతో వైసీపీ నేతలు బెదిరిస్తున్నారు.

– కందికట్ట రత్నం, జొన్నవాడ

### టిడ్కో ఇల్లు మంజూరైనా ఇవ్వలేదు

2018లో నాకు టిడ్కో ఇళ్ళు మంజూరు అయింది. డి.డి కూడా రూ.500 తీశాను. నా పేరు మీద పట్టా కూడా వచ్చింది. నా ఇల్లు ఇప్పటికీ నాకు ఇవ్వడం లేదు. అదిగో.. ఇదిగో అంటూ ఎన్నో తేదీలు మార్చారు. కనీసం ఆ ఇల్లు ఎలా ఉందో చూడటానికి వెళ్తే రానివ్వలేదు. నెలకు రూ.4వేలు చెల్లించి అద్దె ఇంట్లో ఉంటున్నా. టిఫిన్ కొట్టు పెట్టుకుని బతుకు జీవనం సాగిస్తున్నాం. నా భర్త కూలీకి వెళ్తున్నారు. సొంతఇంటిలో చేరాలని ఎదురు చూస్తున్నా.ఈ ప్రభుత్వంలో మా సొంతింటి కల నెరవేరేలా లేదు.

– మల్లవరం శంకరమ్మ, కొండాయపాలెం గేట్.

### సోషల్ మీడియాలో పోస్టులు పెట్టానని కేసులు పెట్టారు

టీడీపీ కార్యక్రమాల్లో నేను చురుగ్గా ఉంటా. ప్రభుత్వ తప్పులను సోషల్ మీడియాలో ప్రశ్నించా. దీంతో నాపై నాలుగేళ్లలో 5 కేసులు పెట్టారు. నేను ఎవర్నీ కించపరిచేలా కూడా పెట్టలేదు. టీడీపీ పోస్టులు, వైసీపీ తప్పులు ఎత్తి చూపే పోస్టులు మాత్రమే షేర్ చేశాను. దీనికే నాపై కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు.

– పాలేటి ప్రభాకర్‌రెడ్డి, కొడవలూరు

### శిలాఫలకాలపై ఉన్న శ్రద్ధ

# పనులపై లేదేమి ప్రసన్నా!

బుచ్చిరెడ్డిపాలెంలో శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్య లు చేశారు. చిత్తశుద్ధి లేని వైసిపి పాలకుల చర్యలకు అద్దం పడుతోంది ఈ శిలా ఫలకం. రూ.2కోట్లతో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ భవనాన్ని నిర్మిస్తా మని చెప్పి, 25-10-2020 కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో అట్టహా సంగా శంకుస్థాపన చేశారు. రెండున్న రేళ్లయినా శిలాఫలకం అంత ఎత్తు కూడా భవనం గోడలు లేవలేదు. ఈ ప్రాంతంలో పిచ్చిమొక్కలు మొలిచి, మురుకికూ పంగా మారింది. వైసిపి ప్రజాప్రతినిధులకు అడ్డగోలు దోపిడీ, శిలాఫలకాలు, రంగులపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేకపోవడం ఈ రాష్ట్రప్రజల దౌర్భాగ్యమంటూ లోకేష్ విమర్శనాస్త్రాలు సంధించారు.



చైతన్యరథం

# చిత్తూరు డెయిరీ ఆస్తులు అమూల్‌కు క్విడ్ ప్రోకోలో భాగమే!

- కరెంటులేక జగన్ బటన్ పనిచేయడం లేదు!
- వారంరోజులైనా అమ్మఒడి డబ్బులు పడలేదేం?
- బాబాయ్ మర్డర్ జగనాసుర రక్తచరిత్రే!
- ప్రభుత్వ వేధింపులవల్లే దళిత సిఐ ఆనందరావు ఆత్మహత్య
- దళితులను చంపడానికి స్పెషల్ లైసెన్సులిచ్చిన జగన్
- కోవూరును మాఫియాలకు అడ్డాగా మార్చిన ప్రసన్నకుమార్
- బుచ్చిరెడ్డిపాలెం బహిరంగసభలో యువనేత నారా లోకేష్



కోవూరు: యువగళం..మనగళం..ప్రజాబలం, చిత్తూరు జనసంద్రంగా మారింది...అనంతపురం అదిరిపోయింది, కర్నూలు కదం తొక్కింది... కడప కసి పెంచింది... నెల్లూరు నాటు దెబ్బకి వైసిపి దిమ్మతిరిగిపోయింది. జనం లేరన్నారు..ప్రభంజనం చూసి జడుసుకున్నారని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం దెబ్బకి జగన్ పర్మినెంట్ గా ఇడుపులపాయ ప్యాలస్‌కి వెళ్లడం ఖాయమని అన్నారు. కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం లో జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ...జగన్ బటన్‌కి కరెంట్‌లేదు. అమ్మకే అన్నం పెట్టని వాడు అమ్మ ఒడి వేస్తాడా? ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి అన్నాడు. అధికారం వచ్చాకా అమ్మఒడి ని అర్ధ ఒడి చేసాడు. అందులో బాత్ రూమ్ మెయింటెనెన్స్ అంటూ రూ.2 వేలు కోత. బటన్ నొక్కి వారం రోజులు అయ్యింది అర్ధ ఒడి పడిం దా? పడలేదు. కరెంట్ లేక ఆ బటన్ పనిచేయడం లేదు.

## ఆయనకు తెలిసిందల్లా క్విడ్ ప్రోకోనే!

జగన్ ఒక అమూల్ బేబీ. ఈ మాట ఎందుకు అంటున్నానో తెలుసా? పాడి పరిశ్రమ మీద అమూల్ బేబీ కి అవగాహన తక్కువ. ఫోజులు ఎక్కువ? అమూల్ బేబీ.. నాలుగేళ్లుగా పాడి రైతుల్ని ఆదుకోవడానికి నువ్వు చేసిన ఒక్క మంచి కార్యక్రమం చెప్పు. టిడిపి హయాంలో పాడి రైతుల్ని ఆదుకోవడానికి అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. పశువులు కొనడానికి రుణాల దగ్గర నుండి మేత, దాణా, మందులు, గోపాలమిత్ర, గోకులం వరకూ పాడి రైతుల్ని ఆదుకుంది టిడిపి. అమూల్ బేబీ కి అవి ఏమి తెలియవు. అమూల్ పేరుతో మరో క్విడ్ ప్రో కో తప్ప. పాడి రైతుల్ని, సహకార డెయిరీలను నాశనంచేసి వేలకోట్ల ఆస్తులు, ప్రజల సొమ్ము గుజరాత్ కంపెనీకి దోచిపెడుతున్నాడు. నాలుగేళ్లు నిద్రపోయిన అమూల్ బేబీ ఇప్పుడు సడన్‌గా కొత్త డ్రామా మొదలు పెట్టాడు. విజయడెయిరీని చంపేసాడు. లీటర్‌కి అదనంగా పాడిరైతులకు రూ.4 ఇస్తానని మాట తప్పాడు అమూల్ బేబీ. చిత్తూరు డెయిరీని తిరిగి ప్రారంభిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు ఆస్తులు అన్ని అమూల్‌కి రాసి ఇచ్చేసాడు.

## జగన్ డిల్లీ వెళ్లింది ఎందుకు?

జగన్ స్పెషల్ ఫ్లైట్ లో మళ్లీ ఢిల్లీ వెళ్ళాడు. ఎందుకు వెళ్ళాడో మీరు చెప్పాలి. మొదటి ఆప్షన్. బాబాయ్ మర్డర్ కేసులో సీబీఐ ఏ8 గా ప్రకటించిన అవినాష్ ని కాపాడటానికి. రెండో ఆప్షన్ ఏ9 గా జగన్ పేరు పెట్టకుండా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికి. మూడో ఆప్షన్. సీబీఐ ఛార్జ్ షీట్ లో భార్య భారతీరెడ్డి గారి పేరు లేకుండా చెయ్యడానికి. నాలుగో ఆప్షన్. ఆల్ ది ఎబోవ్. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపేసింది ఎవరు? జగన్. పిన్ని తాళి తెంచింది ఎవరు? జగన్. చెల్లి పై నిందలు వేసింది ఎవరు? జగన్. బాబాయ్ మర్డర్ ఎవరి రక్త చరిత్ర? జగనాసుర రక్త చరిత్ర.

## కోవూరు నేలపై పాదయాత్ర చేయడం అదృష్టం

కోవూరు కేక పుట్టించింది. స్వాతంత్ర్య సమరయోధుడు, ముఖ్యమంత్రిగా పనిచేసిన బెజవాడ గోపాల్ రెడ్డి గారు జన్మించిన గడ్డ కోవూరు. స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారు పార్టీ పెట్టిన తరువాత మొదట పార్టీలో చేరిన వ్యక్తి బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన బెజవాడ పాపిరెడ్డి గారు. స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారు 1983లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినప్పుడు బుచ్చిరెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ గా ఉన్న దొడ్ల అన్నారెడ్డి గారు ఆ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించి ప్రశంసలు అందుకున్నారు. కామాక్షితాయి అలయం, ఉదయ కాళేశ్వర స్వామి దేవాలయం ఉన్న పుణ్య భూమి కోవూరు. ఎంతో ఘన చరిత్ర ఉన్న కోవూరు నేల పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్.

## మహిళల కన్నీళ్లు తుడిచేందుకే మహాశక్తి

జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టు కొని ఓట్లు అడుగుతున్నాడు. 45ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు,5 ఏళ్లకు రూ.90వేలు. 2) తల్లికి వంద నం:- ప్రతితల్లికి ఏడాదికి రూ.15వేలు 3)దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

## నిరుద్యోగులకు యువగళం నిధి ఇస్తాం!

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు,డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దుచేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## రైతుల మెడకు ఉరితాడు బిగించాలని చూస్తున్నాడు!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. మీటర్లు రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కులేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

## అమర్నాథ్ హంతకులను వదలం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాథ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వర రెడ్డి ని అడ్డుకున్నాడు. వైసిపి సైకో గ్యాంగ్ అమర్నాథ్ పై దాడి చేసి కాళ్ళు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెట్టేసారు. అమర్నాథ్ గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడా వెళ్లలేదు.

(మిగతా వివరాలు 6వ పేజీలో)

చైతన్యరథం

# చిత్తూరు డెయిరీ ఆస్తులు అమూల్‌కు క్విడ్ ప్రోకోలో భాగమే!



బీసీలు అంటే జగన్ కి చిన్నచూపు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమర్నాథ్ గౌడ్ ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

## ఆనందరావు కుటుంబాన్ని ఆదుకుంటాం!

తాడిపత్రి లో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ ఆనందరావు గారు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసి ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తల పై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే ఆనందరావు గారు ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయారు. తాడిపత్రి వచ్చినప్పటి నుండి నాన్న కి టెన్షన్స్ పెరిగిపోయాయి ట్రాన్స్‌ఫర్ కోసం కూడా ప్రయత్నం చేసారని పెద్ద కుమార్తె భవ్యశ్రీ చెప్పింది. ఒకప్పుడు ఒక పోలీసుకి కష్టం వస్తే రాష్ట్రం మొత్తం ఉన్న పోలీసులు స్పందించేవారు, పోరాడేవారు. ఇప్పుడు ఏకంగా పోలీసులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఎవరి గొంతు లేవడం లేదు. జగన్ అన్యాయం చేసినా మీ లోకేష్ న్యాయం చేస్తాడు. ఆనందరావు కుటుంబాన్ని టిడిపి ఆదుకుంటుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేసి ఆనందరావు మృతికి కారణం అయిన వారిపై చర్యలు తీసుకుంటాం.

## మైనారిటీలకు తప్పని చిత్రహింసలు

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 లో ఎంతో కష్టపడి కోట్లు ఖర్చు చేసి జగన్ ని గెలిపించారు. మీకు కనీస గౌరవం దక్కిందా?

## ఇసుక దోపిడీతో విధ్వంసం!

నల్లతాచు ఇసుక దోపిడీ లో దిట్ట. బుచ్చి, కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట లో అక్రమంగా ఇసుక తవ్వేసి విధ్వంసం చేసారు. అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా కోవూరు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఇళ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు నరకం చూసారు. చేపలు,రొయ్యలు కొట్టుకుపోయి రైతులు నష్టపోయారు. బ్యాంకులను కూడా మోసం చేసాడు నల్లతాచు. దొంగ కాగితాలతో 8 కోట్లు లేపేసాడు. గోవా, పాండిచ్చేరి నుండి లిక్కర్ తెచ్చి అమ్మేస్తున్నాడు నల్లతాచు, అనుచరులు. ఈ వ్యాపారానికి హెడ్ అనిల్ బాబు. కనిగిరి రిజర్వాయర్ పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో రూ.100 కోట్లు విలువైన గ్రావెల్ తవ్వేసాడు. కనిగిరి రిజర్వాయర్ నే ప్రమాదంలో పడేసాడు నల్లతాచు.

## సొసైటీ నిధులు కూడా దిగమింగారు!

ఆఖరికి టీచర్ల ట్రాన్స్ ఫర్లలో కూడా డబ్బులు కొట్టేసాడు నల్లతాచు. రూ.84 కోట్లతో చేపట్టిన మలిదేవి కాలువ పనుల్లో 25 పర్శంట్, రూ.96 కోట్ల ఎఫ్డిఆర్ పనుల్లో 60 పర్శంట్ తీసుకున్నాడు. పనులు చెయ్యకుండానే, కాలువలు తవ్వకుండానే బిల్లులు డ్రా చేసారు. ఈ పనుల్లో నల్లతాచు వాటా రూ.58 కోట్లు. వవ్వేరు కోపరేటివ్ బ్యాంకు లో నల్లతాచు, అనుచరులు కలిసి రూ.8 కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేసారు. రియల్ ఎస్టేట్ మాఫియా కి కోవూరు ని అడ్డాగా మార్చేసాడు నల్లతాచు. ఎన్ హెచ్ 65 ని అనుకొని అక్రమ లే అవుట్లు వచ్చాయి. లే అవుట్ వెయ్యాలంటే ఎకరాకు రూ.5 లక్షలు నల్లతాచుకి సమర్పించుకోవాలి. ఒక్క రియల్ ఎస్టేట్ మాఫియాలోనే రూ.100 కోట్లు కొట్టేసాడు. 2019 లో నల్లతాచు అప్పు రూ.50 కోట్లు, నాలుగేళ్లతో సంపాదన ఎంతో తెలుసా రూ.1500 కోట్లు. రూ.1000 కోట్ల ఆస్తులు ఉన్న షుగర్ ఫ్యాక్టరీని రూ.100 కోట్లకు కొట్టేసే కుట్ర చేస్తున్నాడు నల్లతాచు. దీనిని టిడిపి అడ్డుకుంటుంది.

## టిడిపి హయాంలోనే కోవూరు అభివృద్ధి!

టిడిపి హయాంలోనే కోవూరు అభివృద్ధి చెందింది. సాగు, తాగు నీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, రోడ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు వేసింది టిడిపి. మైపాడు బీచ్ ని పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేసాం. చంద్రశేఖరపురం లో గురుకుల పాఠశాల నిర్మించాం. రూ.87 కోట్లతో మలిదేవి వాగు మోడరనైజేషన్ వర్క్స్ చేసాం. రూ. 34 కోట్లతో పైడేరు పై బ్రిడ్జ్ నిర్మించాం. నీరు - చెట్టు కింద విడవలూరు, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు మండలాల్లోని చెరువుల్లో పూడికల్ని తీయించాం. కొత్త కల్వర్టులు, స్లూయిజ్‌లు నిర్మించాం. కరకట్టలు తెగకుండా సిమెంట్ రక్షణ గోడలు కట్టాం. కోవూరు నియోజకవర్గ పరిధిలో రూ.170 కోట్లు ఖర్చు పెట్టి కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డిపాలెం మండలాల మధ్య రహదారులను విస్తరించాం. కానీ మీరు ఏం చేసారు? పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కనిగిరి రిజర్వాయర్ లో పూడిక తీసి రిపేర్లు చేస్తాం. పిల్ల కాలువలు తవ్వి సాగునీరు అందిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం.

## కామాక్షి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం!

జొన్నవాడ శ్రీ మల్లిఖార్జున స్వామి కామాక్షి తాయి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. కాటేజీలు ఏర్పాటు చేస్తాం. చేనేత కార్మికుల కష్టం నాకు తెలుసు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత రంగాన్ని నేను దత్తత తీసుకుంటాను. యార్న్, పట్టు, కలర్ సబ్సిడీలు ఇస్తాం. మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. నేతన్నలకు టిడ్కో ఇళ్లు కట్టిస్తాం. వరి రైతులు గిట్టుబాటు ధర, గౌడౌన్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గౌడౌన్స్ ఏర్పాటు చేస్తాం. మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొంటాం. డబ్బులు సకాలంలో చెల్లిస్తాం. ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. విద్యుత్ సబ్సిడీ అందిస్తాం. పెట్టుబడి తగ్గిస్తాం. సబ్సిడీలో యంత్రాలు అందజేస్తాం. ఆరు సార్లు గెలిస్తే గొప్పోడు అయిపోడు. నల్లపురెడ్డి శ్రీనివాస రెడ్డి గారి రక్తం అంటూ బిల్డప్ ఇస్తాడు. ఆయన గొప్ప వ్యక్తి, స్వచ్ఛమైన రాజకీయాలు చేసిన వ్యక్తి. నల్లతాచు ఆయనలా నువ్వు ఒక్క రోజు అయినా బ్రతకగలవా?

## కేసులకు భయపడేది లేదు!

గడప గడప కార్యక్రమంలో నల్లతాచు ని ప్రశ్నిస్తే ప్రజల పై కేసులు పెట్టి వేధిస్తున్నాడు. కోవూరు లో వైసిపి నేతలు చేసిన అవినీతి పై ప్రత్యేక సిట్ వేస్తాం. నెల్లూరు జిల్లా ప్రజలు ఆలోచించాలి. 2014 లో మూడు సీట్లు ఇస్తే టిడిపి చేసిన అభివృద్ధి, 2019 లో 10 కి 10 సీట్లు ఇస్తే వైసిపి చేసిన అభివృద్ధి ని బేరీజు వేసుకోండి. నెల్లూరు జిల్లా మళ్లీ అభివృద్ధి చెందాలి అంటే 2019 లో వైసిపి కి ఇచ్చిన 10 సీట్లు మాకు ఇవ్వండి. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం. టిడిపి జెండా మోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని అక్రమ కేసులు పెట్టి వేధించిన ఏ ఒక్కరిని వదిలి పెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. చట్టాన్ని అతిక్రమించి కేసులు పెట్టిన అధికారుల పై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి చర్యలు తీసుకుంటాం. భయం నా బయోడేటా లో లేదు. వైసిపి కేసులకు భయపడం తగ్గేదేలేదు. కోవూరు లో ఉన్నా కంబోడియా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.

## కోవూరును మాఫియాలకు అడ్డాగా మార్చిన ప్రసన్న!

కోవూరుని అభివృద్ధి చేస్తారని భారీ మెజారిటీతో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ప్రజలు గెలిపించారు. మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? కానీ ఆయన కోవూరుని శాండ్, ల్యాండ్, వైన్, మైన్, బెట్టింగ్, రియల్ ఎస్టేట్ మాఫియా కి కేర్ ఆఫ్ అడ్రెస్ గా మార్చేసాడు. ఆయన అవినీతి గురించి తెలుసుకున్న తరువాత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి నల్లతాచు అని పేరు పెట్టా. డెయిలీ కలెక్షన్,వీక్లీ కలెక్షన్,మంత్లీ కలెక్షన్స్ లో నల్లతాచు ఫేమస్. ఇది నేను అనడం లేదు కోవూరు వైసిపి నాయకులు, కార్యకర్తలే అంటున్నారు. వరి రైతుల్ని వదలలేదు నల్లతాచు. తక్కువ రేటుకి రైతుల నుండి ధాన్యం కొని ప్రభుత్వానికి ఎక్కువ రేటుకి అమ్మేసాడు. నాలుగేళ్లలో వరి రైతులు నష్టపోయి క్రాప్ హాలిడే ప్రకటిస్తే. అదే వరి అమ్ముకున్న నల్లతాచు రూ.50 కోట్లు కొట్టేసి హాలిడే కి వెళ్లి ఎంజాయి చేసాడు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే వరి రైతులు రూ.3400 కోట్లు నష్టపోయారు. కొలతల్లో తేడాలు, వైసిపి నేతల అక్రమాలు వరి రైతుల పాలిట శాపంగా మారింది.

# సొసైటీలను దోచుకున్న వైసిపి దొంగలపై విచారణ జరిపిస్తాం





కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం బుచ్చిరెడ్డి పాలెంమెయిన్ రోడ్డులోవవ్వేరు కోఆపరేటివ్ సొసైటీ కి చెందిన రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అధ్యక్షుడు సూరా శ్రీనివాస రెడ్డి సొసైటీని జేబు సంస్థగా మార్చుకుని దోపిడీకి శ్రీకారం చుట్టారు.2019లో సొసైటీ బ్యాంకులో సుమారు రూ.4కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. దీనిపై రైతులు, ప్రతిపక్షాలు పోరాటం చేస్తే 51ఎ ఎంక్వయిరీ వేశారు.చైర్మన్ పదవీకాలం ముగిశాక ఎన్నికలు జరపకుండా సూరా శ్రీనివాసరెడ్డి నేతత్వాన త్రీమెన్ కమిటీని నియమించారు. 2021 లో బంగారం లేకుండా లోన్లు ఇవ్వడం, ఇతరత్రా బినామీ పేర్లతో రూ.2.60 కోట్లు దోచుకున్నారు. దీనిపై మళ్లీ పోరాటం చేయడం 52 ఎంక్వయిరీ వేశారు. అవకతవకలు బయట పడుతుండటంతో విచారణాధికారి నివేదిక ఇవ్వకముందే సూరా శ్రీనివాసరెడ్డి రాజీనామా చేశారు.ఈ కుంభకోణాల్లో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి పాత్ర ఉంది.గతంలో చైర్మన్ చేసిన అక్రమాల మూలంగా రైతులు అప్పులు పుట్టక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక వవ్వేరు సొసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, దోచుకున్న సొమ్మును రికవరీచేయించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో అన్నింటి మాదిరిగానే కోఆపరేటివ్ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేశారు.రైతులకోసం ప్రవేశపెట్టిన కోఆపరేటివ్ సొసైటీలను అధికారపార్టీ నాయకులు అక్రమాలకు అడ్డాగా మార్చుకోవడం దారుణం.తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే సొసైటీలను దోచుకున్న వైసిపి దొంగలపై విచారణ జరిపిస్తాం. సొసైటీల్లో దోచుకున్న సొమ్మును రికవరీ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.సొసైటీలను బలోపేతం చేసి రైతులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దుతాం.

## బుచ్చిరెడ్డిపాలెం ప్రజలు

కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద స్థానిక ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.కనిగిరి రిజర్వాయర్ ఉత్తర భాగంలో సర్వే నెం.921లో కంకర తవ్వకం వల్ల జలాశయం బలహీన పడింది. 20 వేల ఎకరాల రైతులు ఆధారపడిన రిజర్వాయర్ ప్రస్తుత ప్రమాదకర స్థితికి చేరుకుంది.ఎమ్మెల్యే అండతో కొందరు వైసిపి నేతలు రిజర్వాయర్ ను అక్రమ తవ్వకాలకు అడ్డాగా మార్చుకున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక రిజర్వాయర్ పరిరక్షణకు చర్యలు తీసుకోండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జనం ఏమైపోయినా ఫర్వాలేదు,తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపాలన్నది జగన్ సిద్ధాంతం. సొంత జిల్లాలో ఇసుక తవ్వకాలకోసం అన్నమయ్య డ్యామ్ ను ముంచేసి, 61మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు.అక్రమ గ్రావెల్ తవ్వకాల కోసం కనిగిరి రిజర్వాయర్ కింద ఉన్న రైతులను ప్రమాదంలోకి నెట్టడం దారుణం.టిడిపి అధికారం లోకి రాగానే కనిగిరి రిజర్వాయర్‌లో గ్రావెల్ తవ్వకాలను నిలిపివేస్తాం. రిజర్వాయర్ పరిరక్షణకు చర్యలు తీసుకుని, రైతులకు సాగునీరు అందిస్తాం.

## ఇస్కపాలెం పంచాయితీ సభ్యులు, ప్రజలు

కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇస్కపాలెం గ్రామ పంచాయితీ సభ్యులు, ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా పంచాయతీకి ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రావడం లేదు.ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన నిధులను పంచాయితీకి చేరకుండానే ప్రభుత్వం దారిమళ్లించింది.మేం సొంత డబ్బులు పెట్టి చేసినా పనులకు బిల్లుల కూడా పెట్టడం లేదు. పంచాయతీలో సొంత డబ్బుతో పనులుచేసి అప్పుల పాలై పోతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి.మా గ్రామంలోగల 52సెంట్ల స్థలాన్ని ఎంపీయూపీ స్కూలుకు ఆటస్థలం కేటాయించారు.ఆ స్థలం తనదంటూ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు.దీనిపై షికారు కోటేశ్వరరావు అనే వ్యక్తి కోర్టుకు వెళ్లగా, ఆధారాలన్నీ పరిశీలించి ఆట స్థలాన్ని పాఠశాలకే కేటాయిస్తూ కోర్టు ఉత్తర్వులిచ్చింది. అయినప్పటికీ కోటేశ్వరరావు ఆ స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మాణం చేపట్టాడు. దీన్ని నిలదీసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాడు.పాఠశాల ఆటస్థలాన్ని కాపాడి విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు.పంచాయితీల అభివృద్ధికి ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన రూ.8660 కోట్ల నిధులను దారిమళ్లించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా వైసిపికి చెందిన సర్పంచ్‌లు కూడా అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల దర్శి నియోజకవర్గం ఒక మహిళా సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేస్తాం. కేంద్రం ఇచ్చే నిధులతోపాటు రాష్ట్రప్రభుత్వం తరపున కూడా నిధులిచ్చి పంచాయితీల్లో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.ఇస్కపాలెంలో ఆక్రమణకు గురైన స్కూలు ఆటస్థలాన్ని స్వాధీనం చేసుకొని, విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతాం.

## నాగమాంబపురం గ్రామస్తులు

కోవూరు నియోజకవర్గం నాగామాంబపురం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసివినతి పత్రం సమర్పించారు. బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీకి చెందిన చెత్త, వ్యర్థపదార్థాలను మా గ్రామ సరిహద్దుల్లోకి తరలిస్తున్నారు. డంపింగ్ యార్డ్‌కు ఎలాంటి నిర్వహణ లేకపోవడంతో చెత్త రోడ్డుమీదకు వచ్చి, ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలోని డంపింగ్‌యార్డు నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక డంపింగ్ యార్డు నిర్వహణ చేపట్టాలి.యార్డు చుట్టూ ప్రహరీ నిర్మించి ప్రయాణీకులకు, స్థానికులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ముఖ్యమంత్రి జగన్ స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, గ్రామాలను మురికికూపాలుగా మార్చారు. చెత్తపై పన్నులు వేస్తూ గ్రామాల్లో పారిశుధ్యాన్ని పట్టించుకోవడం లేదు.టీడీపీ పాలనలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పెట్టి పంచాయితీలకు ఆర్థికవనరుగా తీర్చిదిద్దాం.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డుకు ప్రహరీగోడ నిర్మిస్తాం.చెత్తడంపింగ్ యార్డువల్ల ప్రజలకు ఇబ్బందులులేకుండా చర్యలు తీసుకుంటాం.

## యల్లాయపాలెం రైతులు

కోవూరు నియోజకవర్గం యల్లాయపాలెం రైతులు యువనేతలో కేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో రైతులకు ఉచితంగా ఇచ్చిన జింక్, జిప్సం, బోరాన్ వంటి పోషకాలు, ఎలుకల మందును వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. మూడేళ్లుగా వరి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారు.రైతులకు సబ్సిడీపై ఇచ్చేయంత్రాలు,పనిముట్లు కూడా వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. యంత్రాలతో కోసిన వరిపంట ఆరబెట్టు కునేందుకు డ్రైయర్లు,ప్లాట్‌ఫారంలు ఏర్పాటు చేయాలి.కూలి ఖర్చులు ఎక్కువై రైతులు ఆర్థికఇబ్బందులకు గురవుతున్నారు.వ్యవసాయ కూలీలను నరేగాకు అనుసంధానంచేసి రైతులను ఆదుకోవాలి. పంటపొలాలకు డీఏపీ, పొటాష్ తదితర పిండి కట్టలపై 50శాతం సబ్సిడీ అందించి రైతులను ఆదుకోవాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్‌రెడ్డి చేతగానితనం రైతుల పాలిట శాపంగా మారింది.(వైసీపీ పాలనలో నాలుగేళ్లుగా రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయారు. దేశంలోనే ఏపి రైతులు అప్పుల్లో మొదటిస్థానంలో ఉన్నారు. రైతు ఆత్మహత్యల్లో దేశంలో ఏపీని మూడవ స్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానానికి తీసుకెళ్లాడు.వ్యవసాయాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానంచేసి రైతులకు ఉపశమనం కల్పిస్తాం. సబ్సిడీపై రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటాం.కోవూరు నియోజకవర్గంలో ధాన్యం ఆరబెట్టుకోవడానికి ప్లాట్‌ఫారాలు నిర్మిస్తాం.

## యల్లాయపాలెం గిరిజన కాలనీ ప్రజలు

కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం యల్లాయపాలెం ఎన్టీఆర్ గిరిజన కాలనీ వాసులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా కాలనీలో 300కుటుంబాలు నివాసముంటున్నాయి. మా కాలనీకి 20 అడుగుల దూరంలో సర్వే నంబర్ 1034, 1035లలో అసైన్డ్ భూమి, కొంత పట్టా భూమి ఉంది.ఈ భూముల్లో వైసీపీ నాయకులు రెడ్ గ్రావెల్ 20అడుగుల లోతువరకు అక్రమంగా తవ్వారు.వర్షాకాలం ఈ గుంతల్లో నీళ్లు నిలిస్తే పిల్లల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది.గతంలో పశువులు,కోళ్లు అగోతుల్లో పడిచనిపోయాయి. అక్రమ తవ్వకాలను అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదు.మీరు అధికారంలోకి వచ్చాకఅక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్‌రెడ్డి పాలన దొంగల ముఠా మాదిరిగా తయారైంది.గత నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా రూ.25వేల కోట్ల విలువైన గ్రావెల్ ను వైసిపి దొంగలు దోచుకున్నారు.వైసీపీ దొంగల అక్రమాలను నిలదీసిన వారిపై అక్రమ కేసులు బనాయించి బెదిరిస్తున్నారు.కొండలు, గుట్టలు, వాగులు, వంకలను వైసిపి నేతలు మాయం చేస్తున్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమతవ్వకాలపై ఉక్కుపాదం మోపుతాం.

# మార్పు కోసం యువగళం







కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర హోరెత్తుతోంది. 148వరోజు యువగళం పాదయాత్ర కోవూరు నియోజకవర్గంలో జననీరాజనాల నడుమ కొనసాగింది. బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పోటెత్తారు. పట్టణంలోని వీధులన్నీ జనసంద్రంగా మారాయి. అడుగడుగునా ప్రజలు యువనేత లోకేష్ కు బ్రహ్మరథం పట్టారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు చెల్లాయపాలెం క్యాంప్ సైట్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నారా లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.















సంపాదకీయం

చైతన్యరథం

# రైతులను ఏం ఉద్ధరించారని రైతు దినోత్సవం?

జగన్ జమానాలో రైతులు నిలువ నీడలేని వారయ్యారు. ప్రభుత్వకనికరం కరువై కాడి, మేడి మూలన పడవేస్తున్నారు .రైతును చుట్టు ముట్టిన సమస్యలు సేద్యానికి పొగ పెడుతున్నాయి. ఓ వైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. మరోవైపు పెట్టుబడి వ్యయం పెరిగి క్రాప్ హాలిడేలతో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభం లోకి నెట్టబడింది. వ్యవసాయ రంగానికి పై,పై మెరుగులు దిద్ది రైతులు ఉద్ధరించినట్లు రైతు దినోత్సవాలు జరుపుతున్నారు. రైతుల గురించి జగన్మోహన్‌రెడ్డి చెప్పింది కొండంత,చేసింది గోరంత. నాలుగేళ్లుగా రైతులను ఎం ఉద్ధరించారని రైతు దినోత్సవాలు జరుపుతున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. జులై 8న వైఎస్ పుట్టిన రోజున రైతు దినోత్సవం జరపాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు చెయ్యాల్సింది చేయకుండా రైతు దినోత్సవాల పేరుతో రైతులను మోసం చేస్తున్నారు .రైతులను తామేదో ఉద్ధరించినట్లు సోత్కర్షకాలు విపించడానికే రైతు దినోత్సవాలు తప్ప రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదు. రైతు దినోత్సవాలు జరిపే అర్హత జగన్‌రెడ్డి ప్రభుత్వానికి వున్నదా? వ్యవసాయ రంగం వెన్ను విరిచిన వైఎస్ రాజశేఖర రెడ్డి పేరుతో రైతు దినోత్సవాలు జరపడం సిగ్గు చేటు.నాలుగేళ్ల జగన్ జమానాలో రైతులకు చేసిన సాయం కంటే చేసిన మోసమే ఎక్కువ అని చెప్పాలి. అన్నీ అంకెల గారడీ లతో,అబద్ధాలతో రైతులను దారుణంగా దగా చేస్తున్నారు. వ్యవసాయ పురోభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా నిస్సిగ్గుగా రైతు దినోత్సవాలు జరుపుతున్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకు కనీస శాస్త్రీయ పద్ధతులను వివరించే దిక్కులేదు. అసలు రైతులను ఈ నాలుగేళ్లలో కొత్తగా ఉద్ధరించింది ఏమిటో రైతుల తరపున అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతు భరోసా పథకం కార్యాచరణలో చతికల పడినందుకు, మొత్తం 79,50,844 ఖాతాలుండగా, 45 లక్షల మంది నే రైతు బరోసాకి అర్హులను చేసి రైతులను మోసం చేసినందుకు రైతు దినోత్సవం జరుపుతున్నారా? రైతు బరోసాకి మొత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులు నుంచే రూ.12,500 ఒకే సారి ఇస్తామని ప్రకటించి తరువాత కలిపిన 1000తో ,మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే రూ.13,500 చెల్లించాల్సి వుండగా దానికి కేంద్రం ఇస్తానన్న రూ.6000 కలిపి రూ.19,500 రైతుకి ఇవాల్సి వుండగా, కేంద్రం ఇచ్చే రూ.6000లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 7,500 కలిపి రూ.13,500 ఇస్తున్నందుకు, ఒకేదఫాలో రూ.12,500 ఇస్తామని హామి ఇచ్చి 3దఫాల్లో రూ.7,500 మాత్రమే చెల్లిస్తున్నందుకు రైతు దినోత్సవం జరుపుతున్నారు. ప్రతి రైతు కుటుంబానికి ఐదేళ్లలో రూ.50వేల వరకు లబ్ధి చేకూరుస్తామని మేనిఫెస్టోలో చెప్పి రూ.37,500 మాత్రమే ఇస్తూ, రూ.67,500 ఇస్తున్నట్లు రైతులను మోసం చేస్తున్నందుకు రైతు దినోత్సవమా? గతప్రభుత్వం రైతు రుణమాఫీ రూ.1,50,000ను వాయిదాల పద్ధతిలో చెల్లించడాన్ని వ్యతిరేకించి ఒకేసారి చెల్లించాలని డిమాండు చేసిన జగన్ రెడ్డి, తాను మాత్రం ఒకే విడతలో రైతు భరోసా రూ.12,500 చెల్లిస్తామని చెప్పి చివరకు ఇచ్చే రూ.7,500 కూడా మూడు విడతల్లో విదిలిస్తూ రైతులను దగా చేస్తున్నందుకు,కౌలు రైతులు 15.36 లక్షల మంది ఉండగా లక్షమందికి కుదించి రైతులను కులాల వారీగా విడదీసి రైతు భరోసా పథకంలో అగ్రకులాల పెద రైతులకు అన్యాయం చేసినందుకు రైతు దినోత్సవమా?



వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన రంగమైన సాగునీటి రంగాన్ని గాలికి వదిలేసి కొట్లామంది రైతులకు అన్యాయం చేస్తున్నందుకు, సాగునీటి ప్రాజెక్టులు పడకేసినందుకు, సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఖర్చు పెట్టకుండా కేటాయింపులు కాగితాల్లో చూపిస్తూ నిధులు దారి మళ్లించినందుకు, ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3,000 కోట్లు, ప్రకృతి విపత్తుల సహాయ నిధి కింద రూ.4000 కోట్లు కెటాయిస్తామని చేయకుండా రైతులను మోసం చేసినందుకు రైతు దినోత్సవమా? 2014-19 వరకు తెలుగుదేశం ప్రభుత్వం భూసార పరీక్షలను రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి పోషక పదార్థాలు అందిస్తే, అంతటి కీలకమైన భూసార పరీక్షలను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి భూసారా పరీక్షలకు మంగళం పాడినందుకు రైతు దినోత్సవమా? ఎన్నికల ముందు సువాబుల్, జామాయిల్, సర్వే, రైతులను ఆదుకొంటామని, టన్నుకు రూ.5,000 వేలు ధర పెంచుతామని హామీ ఇచ్చినాలుగేళ్లు అయినా సువాబుల్ ధర పెంచకపోగా అంతకు ముందున్నటన్ను ధర రూ.3,500 కూడా లేకుండా నేడు రూ.1200లకు దిగజారి రైతులు నష్ట పోయినందుకు రైతు దినోత్సవమా? పొరుగున ఉన్న తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తుంటే, మితిమీరి అప్పుల కోసం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతూ, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తుకు మంగళం పాడేందుకు జీఓ నెంబర్ 22 తీసుకువచ్చి రైతుల మెడకు వురి బిగిస్తున్నందుకు రైతు దినోత్సవమా?

నాలుగేళ్లలో నాలుగువేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నందుకు, ప్రధానంగా కౌలు రైతులు ఆత్మహత్యల్లో రెండవ స్థానం, రైతు ఆత్మ హత్యల్లో దేశంలో మూడో స్థానంలో నిలిచినందుకు రైతు దినోత్సవమా? జగన్ పాలనలో ఎక్కువ రైతు కుటుంబాలపై అప్పులున్న రాష్ట్రాల్లో ఏపీ 93.2శాతం అప్పుల్లో కూరుకుపోయినందుకు, దేశవ్యాప్తంగా రైతుల అప్పు సగటున రూ.74,121గా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా రైతుల అప్పు సగటున ఒక్కో రైతు కుటుంబంపై సగటున 2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక సర్వేలో తేలినందుకు రైతు దినోత్సవమా? గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 35వేల బోర్లు వేయించి వాటికి షోలార్ సిష్టం అమర్చగా, 24 కోట్లతో రెండు లక్షల బోర్లు వేయించి 5లక్షల మంది లబ్ధి దారులకు ప్రయోజనం కలిగించే విధంగా 10 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్థానని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చి వైఎస్సార్ జలకళను అటకెక్కించినందుకు రైతు దినోత్సవమా? గత ప్రభుత్వం డ్రిఫ్ ఇరిగేషన్ పధకం కింద చిన్న, సన్న కారు రైతులకు 90 శాతం రాయితీ,ఎస్సీ,ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ అందిస్తే .జగన్ అధికారంలోకి వచ్చాక మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయానికి ప్రాణ పదమైన డ్రిప్ ఇరిగేషన్ అటకెక్కించినందుకు, ఉచితంగా అందించే సూక్ష్మ పోషకాలు మైక్రో న్యూట్రీయంట్స్ ఎరువులు పంపిణీ నిలిపి వేసినందుకు రైతు దినోత్సవమా?

సహకార రంగాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి సహకార డైయిరీల ఆస్తులతో పాటు ప్రభుత్వధనం రూ.6,000 కోట్లను చిత్తూరు డెయిరీ గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థకు ధారాదత్తం చెసినందుకు రైతు దినోత్సవమా? గత ప్రభుత్వం రైతు రథం ద్వారా 23,881 ట్రాక్టర్లు రైతులకు అందించగా జగన్ రెడ్డి 6,300 మాత్రమే ఇచ్చినందుకు రైతు దినోత్సవమా? రైతు ఋణ మాఫీ ద్వారా 58.29లక్షల మంది రైతులకు రూ.15,279 కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోగా, జగన్ అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం చెల్లించాల్సిన, 4-5 విడతల రైతు ఋణ మాఫీ పథకాన్నిరద్దు చేసి రైతుల ప్రయోజనాలను దెబ్బతీసినందుకు రైతు దినోత్సవమా?పంటల బీమా కింద గత ప్రభుత్వం రూ.4,000 కోట్లు చెల్లించగా, జగన్ నాలుగేళ్ల పాలనలో 9 వరస పకృతి విపత్తులతో 50 లక్షల ఏకరాల్లో పంటలు దెబ్బ తింటే అరకొర నష్ట పరిహారం చెల్లించి చేతులు దులుపు కొన్నందుకు రైతు దినోత్సవమా? అమరావతి రాజధానికి భూములిచ్చిన 28 వేల మంది రైతులు 34వేల ఎకరాలు త్యాగం చేసి దేశ వ్యాప్త ప్రశంసలు అందుకొన్న రైతులు మూడు రాజధానుల పేరుతొ తమకి అన్యాయం చెయ్యవద్దని దాదాపు మూడున్నరేళ్లుగా రోడ్ల పై పోరాటం చేస్తుంటే పట్టించుకోకుండా వారిని ఘోరాతి ఘోరంగా అవమానిస్తూ,ఉక్కుపాదంతో పాశవికంగా అణచి వేస్తూ 28 వేల మంది రైతుల హక్కులను కాల రాస్తూ వారి జీవితాలను నాశనం చేసినందుకు రైతు దినోత్సవమా? గత ప్రభుత్వ హయాంలో పకృతి వ్యవసాయాన్నిప్రోత్సహించి 5 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తే, జగన్ పాలనలో ప్రకృతి వ్యవసాయాన్ని నాశనం చేసినందుకు రైతు దినోత్సవమా? నాలుగేళ్లుగా క్షేత్ర స్థాయిలో రైతుకు పొలంబడి, కొత్త వ్యవసాయ వంగడాలు,మెళుకువలు చెప్పే నాథుదే లేనందుకు రైతు దినోత్సవమా? వ్యవసాయ పరిశోధనా క్షేత్రాలను నిర్వీర్యం చేస్తున్నందుకు రైతు దినోత్సవమా? చెప్పండి జగన్మోహన్ రెడ్డిగారు ఎందుకు రైతు దినోత్సవాలు జరుపుతున్నారో?

సొంత గప్పాలు కొట్టుకోవడానికే రైతు దినోత్సవాలు తప్ప మరొకటికాదు.రైతుల పట్ల చిలక పలుకులు కాదు. చిత్త శుద్ధి కావాలి జగన్ గారు. వ్యవసాయం రంగం వెన్ను విరిచిన వైఎస్ జన్మదినాన్ని రైతు దినోత్సవం జరపడం సిగ్గుచేటు.. రైతుల సమాధుల పైనే తన ఆర్థిక వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకొన్న జగన్ నేడు రైతుల పట్ల దయామయుడుగా జగన్నాటకాలు అడుతున్నారు. నేడు తన తండ్రి వైఎస్ పరిపాలన బ్రహ్మాండమని, రైతులను ఉద్ధరించినట్లు అయన పేరుతో రైతు దినోత్సవాలు జరపడం విడ్డూరంగా వుంది. అసమర్థ, అసంబద్ధ, అవగాహనా రాహిత్యంతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తూ రైతు దినోత్సవాలు జరపడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.

కపట సాక్షి

# పేదలపై తాడేపల్లి పెత్తందారు..

# కర్రపెత్తనం



**అసత్యాల పునాదులపై అధికార సౌధాలను నిర్మించాలనుకునే జగన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు, వచ్చాక కూడా అదేమార్గంలో నడుచుకుంటున్నాడు. తాను చెప్పేవే నిజాలు.. ఇతరులు చెప్పేవి అబద్దాలు అంటూ నిరంతరం ఊదరగొడుతుంటాడు. ఇందు కోసం తన మనస్సాక్షి, సొంత పత్రిక అయిన 'సాక్షి'ని నిస్సిగ్గుగా వాడుకుంటాడు. ఇతర పత్రికల వారు, ప్రతిపక్షాలు చేసే వ్యాఖ్యలను అసత్యాలుగా చిత్రీకరించడానికి 'ఫ్యాక్ట్ చెక్' అంటూ మరు రోజే సాక్షిలో ప్రచురింపజేస్తాడు. అదంతా కూడా ఫేక్ చెక్ అని నిష్పాక్షిక దృష్టితో చదివేవారికి, వాస్తవాలు తెలిసిన వారికి ఇట్టే తెలిసిపోతుంది. ఈవిధంగా తన మానస పుత్రిక జగన్ కపట సాక్ష్యానికి 'సాక్షి'గా నిలుస్తోంది. ఈ నిరంతర వక్రీ కరణ ప్రక్రియను చైతన్యరథం పాఠకులకు తెలియజేయడానికి 'జగన్ కపట సాక్ష్యం' కాలంను ఈ రోజు నుండి ప్రారంభిస్తున్నాం.**

06.07.2023నవెలువడిన సాక్షిపత్రికలో 'పేదలకు భరోసాతో...పెత్తందారులకు కష్టమేమరి!'అన్న శీర్షికతో ఒక కపట సాక్ష్యాన్ని ప్రచురించారు.ఇందులో.. జగన్‌రెడ్డి పేదలకు ఎంతో చేస్తున్నాడని, అది అయన ప్రత్యర్థులైన పెత్తందారులు సహజంగానే కష్టంగానే ఉంటుందన్న అభిప్రాయాన్ని కలుగజేసే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తరఫున అయన మానస పుత్రిక ప్రచురించిన విషయాలు, అందులోని వాస్తవాలు ఈక్రింది విధంగా ఉన్నాయి.

## ధరలు :

నిత్యావసర వస్తువుల ధరలు ప్రతి ఐదేళ్లకు 10శాతం వరకు పెరగడం సాధారణమే. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఆ ధరలు ఏకంగా 100శాతం పెరిగినా రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధం అంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన అవినీతి పుత్రిక 'సాక్షి'లో రాయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ధరలు పెరిగినపుడు రాయితీపై నిత్యావసరాలు అందిస్తున్నామనడం తప్ప ఎప్పుడు, ఎక్కడ అందించారో చెప్పే నాథుడు లేడు. రాష్ట్రంలో ప్రస్తుతం టమాటా ధరలు రూ.140-160కి చేరాయి. ఏ రైతు బజార్లో కూడా సబ్సిడీతో ఇస్తున్న దాఖలాలులేవు. అయినా రూ.50కే కిలో ఇస్తున్నామంటు పచ్చి అబద్దాలు రాస్తున్నారు. వంట నూనెలు ఇతర రాష్ట్రాల్లో రూ.100కి మించి ఎక్కడా లేని సమయంలో ఏపీలో రూ.160 దాటాయి. పప్పులు, ఉప్పుల ధరలు అమాంతం రెట్టింపు అయ్యాయి. ధరల స్థిరీకరణ అని చెప్పుకునే ప్రభుత్వం ఆ మాటే ఇప్పుడు చెప్పడం లేదు. ధరలు లేక రైతులు రోడ్లపై పంట పారేసే రోజూ పట్టించుకోలేదు.. మార్కెట్లో ధరలు పెరిగి ప్రజలు అవస్థలు పడినా పట్టించుకున్న దాఖలాల్లేవు.

## సంక్షేమం :

చరిత్ర ఎన్నడూ చూడనంత సంక్షేమం అంటూ చెప్పుకుంటున్న జగన్‌రెడ్డికి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి విభజన కష్టాలు, లోటు బడ్జెట్ వేధించినా, వార్షిక బడ్జెట్ రూ.లక్ష కోట్లు మాత్రమే ఉన్నప్పటికీ ఐదేళ్లలో సంక్షేమానికి ఏకంగా రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేశారు. అమరావతి నిర్మాణం, పోలవరం, పట్టిసీమతో నదుల అనుసంధానం, కియా,ఇసుజు,అశోక్ లేల్యాండ్ లాంటి పరిశ్రమలు తీసుకొచ్చి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టించారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో గతంలో అమలైన సుమారు 120కి పైగా సంక్షేమాభివృద్ధి పథకాలు, స్వయం ఉపాధి పథకాలు నిర్వీర్యం చేశారు. మరోవైపు టీడీపీ ఐదేళ్ల సగటు బడ్జెట్ రూ.1.41 లక్షల కోట్లు. జగన్ రెడ్డి ఐదేళ్ల సగటు బడ్జెట్ రూ.2.43లక్షల కోట్లు.అయినా ఇద్దరి బడ్జెట్ సమానమే అంటూ పచ్చి అబద్దాలు చెబుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ ఐదేళ్ల బడ్జెట్లో సంక్షేమానికి 42శాతం ఖర్చు చేస్తే, జగన్ రెడ్డి మొత్తం బడ్జెట్లో సంక్షేమానికి ఖర్చు చేసింది 24శాతం మాత్రమే. అయినా ఎక్కువ ఖర్చు చేశామని చెప్పడం ద్వారా ఎవర్ని మోసం చేద్దామనుకుంటున్నారు?

## గ్రామీణాభివృద్ధి :

గ్రామీణ ఆర్థిక సుస్థిరత సాధ్యమైందని చెబుతున్న జగన్‌రెడ్డి, నిన్నటికి నిన్న సర్పంచులు ఎందుకు ఆందోళనచేశారో సమాదానంచెప్పే ధైర్యంచేయగలరా? పేదలు ఆర్థికస్వాతంత్ర్యం పొందేలా, సొంత కాళ్లపై నిలబడేలా చేసే సంక్షేమ పథకాలన్నింటినీ దూరం చేసి పేదలు బాగుపడుతున్నారని చెప్పడానికి జగన్ రెడ్డి, అయన కరపత్రిక సాక్షి కాస్తైనా సిగ్గుపడాలి.

## పెట్రోల్, డీజిల్ ధరలు

పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదనడం హాస్యాస్పదం. 29.01.2020నాడు జారీచేసిన జీవో నెం.19 తో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదా? ఇది కూడా కేంద్రం ఇచ్చిన జీవోనా? అప్పటి వరకు పెట్రోల్‌పై ఉన్న 31% రూ.2 వ్యాట్ 35.20% రూ.4కి, డీజిల్‌పై వ్యాట్ 22.25% రూ.2 ఉన్న వ్యాట్ 27% రూ.4కి పెంపు నిజం కాదా? ఇది రాష్ట్ర ప్రభుత్వం బాదిన బాదుడు కాదా? మరోవైపు కరోనాతో అదాయంతగ్గింది అందుకే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, సెస్ పెంచుతు న్నామంటూ సిగ్గు లేకుండా 20.07.2020న జీవో నెం.204 జారీ చేసింది రాష్ట్రం కాదా? ఇది ధరల పెంపు కాదా? పెట్రోల్,డీజిల్‌పై ధరలభారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 2021లో ఎక్సైజ్‌డ్యూటీ తగ్గించింది. దీంతో రూ.7వరకు తగ్గింది.కేంద్ర నిర్ణయంతో దాదాపు అన్ని రాష్ట్రాలూ వ్యాట్ తగ్గిస్తే.. ఏపీలో తగ్గించేదే లేదని మంత్రి కొడాలి నాని మాట్లాడడం వాస్తవం కాదా? మరోవైపు 12.09.2020న జీవో నెం.265 జారీచేసి వంటగ్యాస్‌పై వ్యాట్‌ను 14.5% నుండి 24.5%కి పెంచడం వాస్తవం కాదా? ఇంత దారుణంగా పెట్రోల్ డీజిల్, గ్యాస్‌పై ప్రజల్ని దోచేస్తు న్నా.. రాష్ట్రానికి సంబంధం లేదని చెప్పడం సాక్షి పత్రిక నీతిమాలిన తనానికి నిదర్శనం.

## డ్వాక్రాను దగా చేసిందెవరు జగన్ రెడ్డీ :

తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.14వేల కోట్ల రుణమాఫీని పక్కాగా అమలు చేసింది. రూ.14వేల కోట్ల రుణాలను మూడు వాయిదాల్లో రూ.8600 కోట్లు మాఫీ చేసి, తర్వాత అందరికీ సమానంగా లబ్ధి చేకూర్చే ఉద్దేశ్యంతో మరో రూ.10వేల కోట్లను పసుపు-కుంకుమ చొప్పున మొత్తంగా రూ.18600 కోట్లను మాఫీ చేసింది.అయినా చేయలేదంటూ ప్రచారం చేయడం సిగ్గుచేటు. మరోవైపు ఎన్.పి.ఏల విషయంలోనూ అబద్దాలతో మాయచేసే ప్రయత్నం చేస్తున్నారు. 2014ఏప్రిల్ 1 నాటికి రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ఎన్.పి.ఏలు 10.33శాతం(SLBC meeting-182) ఉండగా, 2019 ఏప్రిల్ 1 నాటికి 1.56శాతానికి తగ్గించారు. మరోవైపు రుణభారానికి, రుణ బకాయిలకి తేడాతెలియని విధంగా సాక్షి దిక్కుమాలిన రాతలు రాస్తోంది. డ్వాక్రా సంఘాల రుణాలు రూ.27,571 కోట్లకు చేరడం డ్వాక్రాసభ్యులు అప్పుల్లో కూరుకుపోవడం అయితే, ప్రస్తుతం రూ.58,598 కోట్లకు చేరింది(SLBC 190 meeting). అంటే అప్పటికంటే ఇప్పుడుఇంకా అప్పుల్లో కూరుకుపోయినట్లా? మరోవైపు సున్నా వడ్డీలను రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచుతానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి,ఏకంగా రూ.3లక్షలకు తగ్గించడం డ్వాక్రా మహిళల్ని మోసంచేయడం కాదా. సున్నా వడ్డీకింద రూ.4861కోట్లవరకు బ్యాంకులకు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.1246 కోట్లు మాత్రమే చెల్లించి, మిగిలిన భారం మొత్తం మహిళా సంఘాలపై వేయడం వారిని అప్పుల్లో ముంచేయడం కాదా? ఇది చాలదా.. సాక్షి అబద్దాల పుట్ట అని చెప్పడానికి.

## రేషన్ విషయంలో పిచ్చి ప్రేలాపనలు :

తెలుగుదేశం ప్రభుత్వహయాంలో రేషన్‌షాపుల్లో బియ్యం, కందిపప్పు, పంచధార,ఉప్పు,వంట నూనె, గోధుమలు/గోధుమ పిండి, చిరుధాన్యాలు అదిస్తే.. మెరుగైన రేషన్ విధానం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్నిసరుకులు దూరంచేసి బియ్యానికే పరిమితం చేశాడు. ఇంటి వద్దకే రేషన్ అంటూ హడావుడి చేసి, వాహనాలు తెచ్చి ప్రజల్ని వీధిపాలు చేశారు.ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో రేషన్ తీసుకునే వారు 94శాతం మంది ఉంటే ప్రస్తుతం 82శాతానికి తగ్గిపోయారు. ఎన్నికలకు ముందు సన్నబియ్యం అంటూ ఇచ్చిన హామీని, సాక్షి పత్రిక తప్పు రాసింది అంటూ అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.ఇంతకన్నా నీచం, తుచ్ఛం ఇంకోటి ఉంటుందేమో సాక్షి యాజమాన్యం ఆలోచించుకోవాలి. మరోవైపు గత ప్రభుత్వం సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగకు ఇచ్చే కానుకలను రద్దుచేశారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంకోసం ఇచ్చినబియ్యంలో 5.65లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కేంద్రప్రభుత్వం పార్లమెంటులో 03.08.2022న ప్రశ్న నెం.248ద్వారా సమాదానం చెప్పింది. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా నాలు గేళ్లలో రూ.20వేల కోట్లకు పైగా అప్పులు తెచ్చి, ఆ సొమ్ము ఏం చేశారో లెక్కలేదు. వీటికి సాక్షి పత్రిక, యజమాని జగన్ రెడి ఏం సమాధానం చెబుతారు?

## జగన్ రెడ్డిని మించిన పెత్తందారుడెవరు :

పేదలకు రూ.5కే అన్నం పెట్టేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసిన చంద్రబాబు పెత్తందారుడా.. రద్దుచేసి, కూల్చేసి క్యాంటీన్లను నాశనం చేసిన జగన్‌రెడ్డి పెత్తందారుడా?సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడిన చంద్రబాబు పెత్తందారుడా.. లేక రద్దు చేసిన జగన్ రెడ్డి పెత్తందారుడా? అన్న క్యాంటీన్లు రద్దుచేసి చిరు వ్యాపారులు, రిక్షా కూలీలు, ఉపాధి కోసం పట్టణాలకు వచ్చే కార్మికులు ఆకలితో అలమటించేలా చేసిందెవరు? వసతి గృహాలు, ప్రభుత్వ ఆస్పత్రులు, అనాధాశ్రమాల్లో కనీస భోజనం అందించకుండా క్షోభకు గురి చేస్తున్నదెవరు? పెళ్లి కానుకలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు,స్టడీ సర్కిళ్లు, కార్పొరేషన్ రుణాలు,విదేశీ విద్య వంటిపథకాల ద్వారాపేదల్ని సొంత కాళ్లపై నిలబడేలా చేసిన చంద్రబాబు పెత్తందారుడా.. లేక వాటిని రద్దుచేసి పేదల్ని మరింత పేదలుగా చేసి, వారిని ఓట్లుగా చూసే జగన్‌రెడ్డి పెత్తందారుడా? పేదల్ని పేదలుగానే ఉంచేలాచేస్తూ.. వారి ఆకలి కేకల్ని విని వికటాట్టహాసం చేస్తున్న జగన్ రెడ్డిని మించిన పెత్తందారు, పేదల ద్రోహి ఎవరైనా ఉంటారా?

# బెయిల్ వస్తుందా... రాదా?

జగన్‌రెడ్డి పాలనలో తనను ప్రశ్నించేవారు, ప్రతి పక్షాలపై నిరంతరదాడులు, అక్రమ కేసులు పరిపా టిగా మారాయి. కేసులు మోపబడినవారు మొదటి గా ఆలోచించేది... బెయిల్ వస్తుందా.. రాదా అని? బెయిల్ ఇవ్వడానికి, నిరాకరించడానికి ప్రమాణాలే మిటి.. న్యాయమూర్తులు ఏవిధంగా బెయిల్‌పై నిర్ణ యం తీసుకుంటారు అన్న విషయాలను తెలుసు కోవడం అవసరం. అందుకే ఈ వ్యాసం.

నేరాలు రెండు రకాలు.. బెయిల్ ఇవ్వదగినవి లేదా ఇవ్వడానికి వీలులేనివి. ఈ మేరకు 'నేర విచా రణ ప్రక్రియ స్మృతి'(క్రిమినల్ ప్రొసీజర్ కోడ్)లో స్పష్టత ఇవ్వబడింది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చేసే శాసనాల్లోకూడా ఈమేరకు ప్రత్యేకంగా వివరించ బడుతుంది.

ఒక శిక్షార్హమైన నేరానికి సంబంధించి జ్యుడీషి యల్ కస్టడీలో(జైల్లో) ఉన్న వ్యక్తిని విచారణ కాలం లో జైలునుండి విడుదల చేయడానికి బెయిల్ ఇవ్వ బడుతుంది. బెయిల్ ఇవ్వదగిన నేరముల విషయం లో న్యాయస్థానాలు విధిగా బెయిల్ మంజూరు చేయాల్సి ఉంటుంది. అలా ఇవ్వదగని నేరముల విషయంలో నేరస్తులకు బెయిల్ ఇవ్వడం న్యాయ స్థానం యొక్క విచక్షణాధికారానికి లోబడి ఉంటుం ది. దీనికూ్కడా కొన్ని ప్రమాణాలు నిర్దేశించబడ్డా యి. నేరస్తుల గతచరిత్ర, పోలీసులచే నేరపరిశోధన స్థితి మొదలగు అంశాల ఆధారంగా న్యాయ మూర్తు లు బెయిల్ పిటిషన్లపై నిర్ణయాలు తీసుకుంటారు.

## బెయిలు ఇచ్చితీరవలసిన సందర్భాలు

సీ.అర్.పీ.సీ సెక్షన్ 436ప్రకారం బెయిలు ఇవ్వ దగిన నేరముల విషయంలో బెయిల్ నిరాకరించే అధికారం న్యాయస్థానానికిలేదు.ఇదేనియమం పోలీ సులకు సైతం వర్తిస్తుంది. బెయిల్ ఇవ్వదగిన నేరం విషయంలో నేరస్తులకు పోలీసులు ఇచ్చే బెయిల్‌ను స్టేషన్ బెయిల్ అంటారు. బెయిల్ ఇవ్వటమంటే కేసు విచారణలో ఉండగా ముద్దాయికి స్వేచ్ఛ ఇవ్వ దమని అర్థం. బెయిల్ ఇచ్చే సందర్భంలో షరతులు విధించడం, హామీదారులను కోరడం మొదలైనవి న్యాయస్థానములు విచక్షణారహితంగా వినియోగిం చగరాదని, హేతుబద్ధంగా పరిగణనలోకి తీసుకోవా లని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో వ్యాఖ్యానిం చింది.

ఉదాహరణకు... బెంగాల్ కు చెందిన లారీకి విజయవాడలోని ప్రమాదం జరిగింది. ఆ లారీ డ్రైవర్ కు బెయిల్ ఇస్తూ... స్థానికుల నుంచి హామీ కోరుతూ కోర్టు ఉత్తర్వులు జారీ చేస్తే అది అర్థరహితమౌతుంది. ఎందుకంటే అతనికి ఇక్కడ పరిచయమైన స్థానికులు ఎవరు ఉండరు కదా? అటువంటి పరిస్థితుల్లో డబ్బు డిపాజిట్ చేయమని




కొరడం సమంజసమౌతుంది.

## బెయిల్‌కు అనర్హమైన కేసుల్లో బెయిలు మంజూరు చేయుట...

దీనికి సంబంధించి సీ.అర్.పీ.సీ సెక్షన్ 437లో దశానిర్దేశం చేయబడింది. నాన్ బెయిలబుల్ కేసుల విషయంలో న్యాయస్థానాలు బెయిల్ ఇవ్వవచ్చు... లేదా తిరస్కరించవచ్చు. నాన్ బెయిలబుల్ కేసుల్లో బెయిల్ ఇచ్చినప్పుడు అందుకు తగిన కారణాలు పేర్కొనవలసి ఉంటుంది. నాన్ బెయిలబుల్ కేసులు మరియు ఏడు సంవత్సరములకు పైగా కారాగార శిక్ష విధించబడే కేసుల్లో బెయిల్ ఇవ్వడం, ఇవ్వక పోవడం అనేది న్యాయమూర్తి విచక్షణపై అధారపడి ఉంటుంది. కొంతమంది బెయిల్ విషయంలో ఉదా రంగా ఉండటం, మరికొంతమంది కఠినంగా ఉండ టం జరుగుతుంది. కొందరు న్యాయమూర్తులు మొద టిసారిగా దాఖలైన బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తుం టారు... కొద్దిరోజుల తర్వాత దాఖలైన బెయిల్ పిటిషన్‌ను అనుమతిస్తారు. పలు సందర్భాల్లో నేరం లో ముద్దాయి పాత్రను బట్టి బెయిల్ విషయాన్ని నిర్ణయిస్తారు. ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్.ఐ. ఆర్)లో పేర్లు లేని వారికి మొదట, నేరంలో చిన్నపాత్ర పోషించిన వారికి తర్వాత, ప్రధానపాత్ర పోషించిన వారికి కొంతకాలం తర్వాత బెయిల్ ఇవ్వడం జరుగుతుంది. కొందరు న్యాయమూర్తులు ఛార్జీషీట్ ధాఖలు చేసే వరకు బెయిల్ ఇవ్వరు, ఆ తర్వాత ఇస్తారు.

కొన్ని నాన్ బెయిలబుల్ కేసుల్లో స్త్రీలకు బెయిల్ ఇవ్వవచ్చునని సీ.అర్.పీ.సీ సెక్షన్ 437 ఉపనిబం ధన(1)లో పేర్కొన్న బడినప్పటికీ కోడలిని కిరాత కంగా చంపిన అత్తకు బెయిల్ ఇవ్వరాదని అపెక్స్ కోర్టు గతంలో వ్యాఖ్యానించింది. ఒకసారి బెయిల్ ఇచ్చిన తర్వాత ఆ బెయిల్‌ను రద్దు చేయు హక్కు న్యాయస్థానానికి ఉన్నప్పటికీ దాన్ని ఏకపక్షంగా విని యోగించరాదు. ముద్దాయికి నోటీస్ ఇచ్చిన తరువా తనే అతని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకు న్న తర్వాతనే తగునిర్ణయం చేయాల్సి ఉంటుంది.

సెక్షన్ 167(2ఏ) కింద మరణ శిక్ష, యావజ్జీవ శిక్ష లేక పది సంవత్సరములు కన్నా ఎక్కువ శిక్ష విధించదగిన నేరాలకు సంబంధించి 90రోజుల్లో నేరపరిశోధన పూర్తి కానట్లయితే(ఛార్జ్ షీట్ దాఖలు చేయకపోతే) ముద్దాయిని మేజిస్ట్రేట్ తప్పనిసరిగా విడుదల చేయాలి. మిగిలిన నేరాల విషయంలో 60 రోజుల్లోగా ఛార్జీట్ ధాఖలు చేయకపోతే బెయిల్ ఇవ్వాల్సిందే.

## ముందస్తు బెయిలు...

ముందస్తు బెయిలుని యాంటీసిపేటరీ బెయిల్ అంటారు. ఈ మేరకు 23-9-1980న సెక్షన్ 438ను ప్రవేశపెట్టడం జరిగింది. ముందస్తు బెయిల్ కోరాలంటే...

1) నేరం నాన్ బెయిలబుల్ అయి ఉండాలి

2) పోలీస్ స్టేషన్ లో నేరం రిజిస్టర్ కాబడి ఉండాలి

3) ఈ సెక్షన్ కింద దరఖాస్తును సెషన్ కోర్టులో గానీ, హైకోర్టులోగానీ మాత్రమే దాఖలు చేయాలి.

ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ముదస్తు బెయిల్ ఇవ్వాల్సి ఉంటుందే తప్ప... విచక్షణారహితంగా ఇవ్వకూడదని సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో పేర్కొంది. కొన్ని కీలకమైన కేసుల్లో ముద్దాయిలు ఈ సెక్షన్ ద్వారా బెయిల్ పొంది సాక్ష్యాధారాలను రూపుమాపే అవకాశం ఉంటుంది. అందువలన అటువంటి సందర్భాల్లో ఈ సెక్షన్ కింద బెయిల్ ఇవ్వరాదని ఉన్నత న్యాయస్థానాలు స్పష్టంచేశాయి. అత్యంత క్రూరమైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వరాదని న్యాయస్థానాలు వ్యాఖ్యానించాయి. ఈ సెక్షన్ కింద దరఖాస్తు ధాఖలు చేసిన తరువాత న్యాయస్థానం యొక్క ఉత్తర్వులు వెలువడటకు పూర్వమే ముద్దాయి అరెస్టు కాబడితే... ఈ సెక్షన్ వర్తించదు. అటువంటి పరిస్థితుల్లో ఈ సెక్షన్ కింద దాఖలైన దరఖాస్తును రద్దు చేసుకుని సెక్షన్ 437 కింద బెయిల్ తీసుకోవాల్సి ఉంటుంది. కొన్నిప్రత్యేక నేరనిరోధక చట్టాలకింద కేసు నమోదైనప్పుడు ముందస్తు బెయిల్ పరిగణించబడదు.


ఉదాహరణకు...షెడ్యూల్ కులాలు తెగలవారిపై జరుగు అత్యాచారా నిరోధకచట్టం కింద నేరారోపణ జరిగినప్పుడు ముందస్తు బెయిల్ మంజూరు చేయు టకు వీలులేదు.

తెలుగుదేశం న్యాయవిభాగం

# నేడు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయండి

## - మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్

**రాజాం (చైతన్యరథం):** మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న రాజాంలో భవిష్యత్తు గ్యారంటీ చైతన్యరథం బస్సు యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా బస్సు యాత్రను జయప్రదం చేయాలని రాజాం నియోజకవర్గం నాయకులకు మహిళలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అభిమానులకు కోండ్రు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం నిరంకుశత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ ప్రభుత్వం వైఫాల్యాలపై ప్రసంగించనున్నామని అన్నారు. చంద్రబాబు రూపకల్పన చేసిన భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మ్యాని ఫెస్టోతో పేద మధ్యతరగతి మహిళలు ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం మరో ముప్పై ఏళ్ళు వెనక్కువెళ్లిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్లు అస్తవ్యస్తం అయ్యాయన్నారు. పదిలక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెపుతారన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రతో రాష్ట్రానికి రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. శుక్రవారం చేపట్టే



భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సుయాత్ర జయప్రదం చేయాలని కోండ్రు కోరారు.

# జగన్‌కు ఓట్లేసిన దళితులే గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారు



**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**

అమరావతి: జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లేసి గెలిపించిన దళితులే ఆయనను గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వర్ల రామయ్య అన్నారు. ముఖ్యమంత్రి బంధువైన పంచ్ ప్రభాకర్ రెడ్డి .. దళితులైన మాల, మాదిగలను బండబూతులు తిడుతూ, ఆసభ్య పదజాలంతో మాట్లాడుతూ అవమానిస్తున్నారన్నారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులపైనా, వైసీపీ ఎన్ఆర్ఐ విభాగం అధ్యక్షుడుగా కూడా వ్యవహరిస్తున్న పంచ్ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశామన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో వర్ల రామయ్య, మాజీమంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కోడూరు అఖిల్, దేవతోటి నాగరాజు తదితరులు ఉన్నారు. అనంతరం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వర్ల మాట్లాడుతూ అకారణంగా తనను, మరో నాయకుడు మహాసేన రాజేష్‌ను అసభ్యకర పదజాలంతో కులాల పేరు ఎత్తి తిట్టడం అభ్యతరకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్ చెబితేనే పంచ్ ప్రభాకర్ తిడతాడంట, ఆపమంటే ఆపుతాడంటా. సమయం సందర్భం లేకుండా మాల, మాదిగలను పంచ్ ప్రభాకర్ నోటికొచ్చినట్లు బండబూతులు తిట్టడాన్ని ముఖ్యమంత్రి సమర్థిస్తున్నారా అని వర్ల ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నందుకు నన్ను గాని, రాజేష్‌ని గాని తిట్టారంటే అర్థం ఉంది, కానీ యావత్తు నా దళిత జాతిని ఎందుకు తిడుతున్నారని నిలదీశారు. మీరు ముఖ్యమంత్రి గా ఉన్న ఈ రాష్ట్రంలో మాల, మాదిగలు ఉండకూడదా, మాల, మాదిగలు రాష్ట్రం వదిలి వెళ్లాలా? వచ్చేనెల పంచ్ ప్రభాకర్ మన రాష్ట్రానికి వస్తాడంటా, దళితులందరిని తొక్కి నార తీస్తారంటా? నిజమేనా ముఖ్యమంత్రి గారూ అని వర్ల ప్రశ్నించారు.

గతంలో రాష్ట్ర హైకోర్ట్ జడ్జీలను కూడా ఈ రకంగానే బండబూతులు తిడితే, సీబీఐ దర్యాప్తు చేసి కూడా ఆయన మీద ఏమీ చర్యలు తీసుకోలేదంటే ముఖ్యమంత్రి మద్దతే కారణమా అని అడిగారు. గవర్నర్‌ని కలిసినప్పుడు.. పోలీసులకు రిపోర్ట్ ఎందుకు ఇవ్వలేదని అడిగితే, హైకోర్ట్ న్యాయమూర్తులను తిడితేనే దిక్కులేదు.. ఈ రాష్ట్రంలో మా రిపోర్ట్ ఎవరు చూస్తారని నిస్సహాయత వ్యక్తం చేశామని వర్ల తెలిపారు. దళితుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి తన మనిషితో దళితులను ఎందుకు తిట్టిస్తున్నారని ప్రశ్నించారు. పంచ్ ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకుంటామని గవర్నర్ అబ్దుల్ నజీర్ హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర సీఐడీ అధికారులుగా దళిత అధికారులను నియమించే నయానా, భయానా బెదిరించి ప్రతిపక్షాల మీద తప్పుడు కేసులు పెట్టిస్తున్నారన్నారు. గతంలో పెద్ద హెూదాల్లో పని చేసిన సవాంగ్ కు, సునీల్ కుమార్ కు ఈ రోజు సంజయ్‌లకు అవమానకరమైన నిష్క్రమణే మిగిలిందన్నారు. ఇప్పుడు సీ.ఐ.డీ కి అధిపతిగా బాధ్యతలు చేపట్టిన ఐజీ శ్రీకాంత్ కూడా దళితుడేనని, చట్టబద్ధంగా పని చేయమని ఆయనకు గుర్తుచేస్తున్నామన్నారు. పోలీసు శాఖలో పై అధికారులందరినీ నిర్దేశిస్తున్న రింగ్ మాస్టర్ డిజీ రాఘురామిరెడ్డి కూడా చట్టబద్ధంగా పని చేయకపోతే, భవిష్యత్తులో చట్టబద్ధ చర్యలుంటాయని వర్ల హెచ్చరించారు. దళిత జాతిని బండబూతులు తిట్టిన ప్రభాకర్ రెడ్డిపై దళిత సోదరులు ఎవరూ ఆవేశ పడవద్దని, సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కల్గించవద్దని కోరారు. దళితులను బండబూతులు తిట్టిన పంచ్ ప్రభాకర్ ను కట్టడి చేయాలని, లేదా ముఖ్యమంత్రే దళితులను తిట్టిస్తున్నట్లు భావించాల్సివస్తుందని వర్ల రామయ్య మండిపడ్డారు.

## అధికారం కట్టబెడితే కక్ష తీర్చుకుంటున్నారు

అధికారం కట్టబెట్టారన్న ప్రేమతోనే దళితులపై జగన్‌రెడ్డి.. ప్రభాకర్ రెడ్డి లాంటి వారి సాయంతో కక్ష తీర్చుకుంటున్నట్లుగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్ ధ్వజమెత్తారు. దళితులపై జరుగుతున్న దారుణాల్లో దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి స్థానంలో ఉంది. తాడిపత్రి సీఐ ఆనందరావు ఆత్మహత్య, డాక్టర్ అచ్చెన్న అనుమానస్పద మృతి, టీడీపీ కార్యకర్త విక్రమ్ హత్య, ఉదయగిరి నారాయణ మృతి వంటి 15 అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. హైకోర్ట్ జడ్జీలను ప్రభాకర్ రెడ్డి తిట్టినప్పుడే ముఖ్యమంత్రి నోరుతెరవలేదు. ప్రభాకర్ రెడ్డిని అడ్డంపెట్టుకొని దళితులపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన అక్కసు వెళ్లగక్కుతున్నారు. జగన్ ఏ దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చారో, అ దళితులే గద్దె దించుతారని మండిపడ్డారు. దళితులు తనకు ఓట్లేశారు కాబట్టి, చట్టబద్ధంగా వారిని చంపినా తప్పులేదని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. జగన్ దురాగతాలపై మేం ఒకరిద్దరం ఆవేదన చెందితే సరిపోదు... మొత్తం జాతి అంతా ఆవేదన చెందాలి. రామయ్య, ఆనంద్ బాబుని తిడితే వదిలేయండి.. కానీ ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి దేశంలోని దళితులందరినీ తిట్టాడు. వైసీపీలోని దళిత ప్రజాప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి ఏం మాట్లాడాడో వినాలి. అ మాటల్లో ఎన్ని బూతులున్నాయో మొత్తం దళిత జాతిని ఎందుకు తిట్టాడో ప్రభుత్వంలోని, అధికార పార్టీలోని దళిత ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలి. ప్రభాకర్ రెడ్డి గతంలో ఇలానే బూతులుతిట్టినప్పుడు అతనితో మాకు, మాపార్టీకి సంబంధం లేదని వైసీపీలోని దళితనేతలు చెప్పారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం దళితులపై చేస్తున్న కుట్రలను అడ్డుకొంటాం అని హెచ్చరించారు.

---

### కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో

## టీడీపీలో చేరిన వైసీపీ కీలక నేత

**సత్తెనపల్లి (చైతన్యరథం):** టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సత్తెనపల్లి వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు బత్తుల ఆదినారాయణ టీడీపీలో చేరారు. టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బత్తుల ఆదినారాయణ వైసీపీ మంత్రి అంబటి రాంబాబుకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. దీంతో సత్తెనపల్లి వైసీపీకి గట్టిషాక్ తగిలింది. ఆదినారాయణ ఏపీ కాపునాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.



చైతన్యరథం

# ఎస్ఐని కాపాడుతున్న మంత్రి కాకాణి: సోమిరెడ్డి

**కోవూరు (చైతన్యరథం):** నెల్లూరు జిల్లాలో దళితుడైన ఉదయగిరి నారాయణ మృతికి కారణమైన ఎస్ఐని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రక్షిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఒక దళితుడుని, ఇద్దరు ముస్లిం యువకుల్ని చంపిన ఎస్ఐ కరిముల్లాను మంత్రి తన నియోజకవర్గంలో ఉంచుకోవడం దారుణమన్నారు. నెల్లురు జిల్లా కోవూరులో యువగళం పాదయాత్ర ప్రదేశంలో గురువారం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ..ఉదయగిరి నారాయణ హత్యకేసులో ఎస్.ఐని రక్షిస్తున్న మంత్రి ఏ1 అయితే, శవాన్ని 40మంది పోలీసులతో దహనం చేయించిన జిల్లా ఎస్పీ ఏ2, పోస్ట్ మార్టమ్ నివేదిక తారుమారు చేయించిన వైద్యుడు ఏ3, ఎస్.ఐ ఏ4లుగా పేర్కొన్నారు.




ఉదయగిరి నారాయణ మృతిపై జాతీయ మానవహక్కుల కమిషన్‌కు టీడీపీ ఫిర్యాదుచేస్తే, కమిషన్ ఎన్నిసార్లు నివేదిక కోరినా జిల్లా ఎస్పీ, కలెక్టర్ స్పందించలేదన్నారు. దీనిపై ఆగ్రహించిన కమిషన్ ఆగస్ట్ 25న జిల్లాఎస్పీ, కలెక్టర్ అధారాలతో తమముందు విచారణకు రావాలని ఆదేశించిందన్నారు. నెల్లూరు జిల్లాలో కందమూరు గ్రామస్తుడైన ఉదయగిరి నారాయణను పొదలకూరు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసి చంపేసి, కందమూరు అడవుల్లో చెట్టుకు వేలాడదీసిన ఘటనపై టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్లరామయ్య గత ఏడాది జూలై 6వ తేదీన జాతీయ మానవహక్కుల కమిషన్ కు ఫిర్యాదుచేశారు. దానిపై స్పందించిన కమిషన్ ఈ ఏడాది జనవరి 23న జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరణ కోరింది. సమాధానం లేకపోతే తిరిగి మే నెల 19న రిమైండర్ పంపించారు. దానికి కూడా సమాధానం లేకపోతే, చివరిగా ఆగస్ట్ 25న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నేరుగా తమ ముందు హాజరుకావాలని కమిషన్ ఆదేశించిందన్నారు. ఇదే వ్యవహారంపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా టీడీపీ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై ఎస్సీ కమిషన్ వెంటనే స్పందించి, మృతుడి కుటుంబానికి అన్యాయం జరిగిందని, జరిగింది సాధారణ హత్యకాదని నిర్ధారణకు వచ్చింది. 24 గంటల్లో మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, అతని కుటుంబానికి నష్టపరిహారం, 3 ఎకరాల పొలం, 30సెంట్ల ఇంటిస్థలం, మృతుడి పిల్లలకు ఉచిత విద్య సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఉదయగిరి నారాయణ చావుకి కారణమైన సబ్ ఇన్ స్పెక్టర్ కరిముల్లా గతంలో వెంకటాచలంలో కోవిడ్ సమయంలో ఇద్దరు ముస్లిం యువకుల్ని కొట్టి చంపారు. ఆ దారుణంపై మైనారిటీ కమిషన్‌కు ఫిర్యాదు చేశాము. నారాయణ చనిపోవడానికి కారణం పోలీసులేనని జాతీయ ఎస్సీ కమిషన్ తేల్చినా, జిల్లా ఎస్పీ, కలెక్టర్లను తమఎదుట విచారణకురావాలని జాతీయ మానవహక్కుల కమిషన్ దేశించినా ప్రభుత్వంలో చలనంలదని సోమిరెడ్డి విమర్శించారు. గతంలో జిల్లాఎస్పీగా విజయరావు ఉన్నప్పుడు కావలిలో కరుణాకర్ అనే దళితుడిని దారుణంగా చంపేశారు. వైసీపీ నేతలు జగదీశ్ రెడ్డి, సురేశ్ రెడ్డి వల్లే తాను చనిపోతున్నానని కరుణాకర్ లేఖ రాసి చనిపోయాడు. అప్పుడు కూడా టీడీపీ నేతలు జరిగిన దారుణంపై జాతీయ ఎస్సీకమిషన్‌కు ఫిర్యాదు చేసి, కరుణాకర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూశారన్నారు. కరుణాకర్ చావుకి కారణమైన ఇద్దరు ముద్దాయిలు ఒడిశాలో ఉంటే ఖాజావలి అనే ఎస్.ఐ అక్కడికెళ్లి అరెస్ట్ చేశారు. ముద్దాయిల్ని అరెస్ట్ చేసినందుకు ఖాజావలిని వీఆర్ కు పంపించారు. పాత ఎస్పీ వైసీపీ నేతలకు గులాంగిరీ చేశారు. కరుణాకర్ చనిపోయేముందు రాసిన లేఖలో తన ఇల్లు తాకట్టులో ఉంది.. విడిపించండి అని కోరగా దానిపై టీడీపీనేతలు రవించంద్ర, సుబ్బానాయుడు 9.50లక్షలు డబ్బుకట్టి, ఇల్లు విడిపించారు. ఆపదలో ఉన్న కరుణాకర్ కుటుంబాన్ని అదుకోవడానికి ముందుకెళ్లిన నా పైన, రవిచంద్రపైన కేసులు పెట్టారు. భర్త చనిపోతే భార్యా పిల్లల్ని ఆదుకోవడం మేంచేసిన నేరమా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి ఎంతమంది చంపినా లెక్కలేదు. మంత్రికూడా ఆయన బాటలోనే నడుస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం దళితులు, గిరిజనులు, మైనారిటీలనే చంపుతోంది. ఇలా ఎంతమందిని చంపుతారని ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రం అరాచక రాజ్యంగా మారిందని సోమిరెడ్డి విమర్శించారు.

### ప్రమాణం చేసినంత మాత్రాన చేసిన దోపిడీ మాయమవుతుందా?

మాజీమంత్రి అవినీతిని లోకేశ్ బాబు ఆధారాలతో సహా బయటపెట్టారు... ఉత్తుత్తి ప్రమాణాలతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేయకుండా, జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి సీబీఐ విచారణ జరిపించుకొని నిజాయితీని నిరూపించుకోవాలని సోమిరెడ్డి సవాల్ విసిరారు. అనిల్ కుమార్ యాదవ్ దేవుడిపై ప్రమాణంచేస్తాను ..నా నిజాయితీని నిరూపించుకుంటాను అంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వెంటనే ప్రమాణం చేస్తారు. అలాచేసి ఎంత ^దోచుకున్నారో ప్రజలకు తెలుసునన్నారు. అనిల్ కుమార్ యాదవ్, అయన బినామీలు నాలుగేళ్లలో ఎక్కడెక్కడ ఎన్ని ఆస్తులు కొన్నారో, ఎన్ని ఆక్రమించారో లోకేశ్ చిట్టా బయటపెట్టారు. సర్వేపల్లిలో మంత్రి పాపాల చిట్టా బయటపెట్టారు. వారికి నీతి, నిజాయితీ ఉంటే ఉత్తుత్తి ప్రమాణాలతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేయకుండా వారి అవినీతి, దోపిడీపై వారే సీబీఐ విచారణ కోరాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో మీరే ఉన్నారు కాబట్టి, ముఖ్యమంత్రిని ఒప్పించి మంత్రి, మాజీమంత్రి సీబీఐ విచారణ కోరి, వారి సచ్ఛీలతను నిరూపించుకోవాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు.

# లోకేశ్ ఆర్థిక సహకారంతో మూడవ విడత వృత్తి పరికరాల పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలో నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో మూడవ విడత వృత్తి పరికరాల పంపిణీ కార్యక్రమం గురువారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొని రూ. 2లక్షల విలువైన వృత్తిపరికరాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పంచుమర్తి మాట్లాడుతూ నియోజవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి నారా లోకేష్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీ, చేనేతలు అధికంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గాన్ని లోకేష్ ఎంచుకున్నారన్నారు. స్వర్ణకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో లోకేష్ లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించారని తెలిపారు. మంగళగిరిలో బుధవారం ప్రజా చైతన్య యాత్ర ప్రభంజనంలా జరిగిందన్నారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారన్నారు.



### తానా సభలకు ఆహ్వానించడం సంతోషంగా ఉంది : పులివర్తి నాని

చంద్రగిరి (చైతన్యరథం) ఈ నెల 7 నుంచి 9తేది వరకు అమెరికాలోని ఫిలడెల్ఫియా, పెన్సిల్వేనియాలో నిర్వహించనున్న తానా సభలకు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని వ్యాఖ్యానించారు. తెలుగువారు ఎక్కడున్న వారి మూలాలను మర్చిపోకుండా తెలుగుజాతీ సంప్రదాయాల్ని కొనసాగిస్తూ ప్రతి ఏటా అమెరికాలో తానా సభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ కార్యక్రమంలో తనకు అవకాశం కల్పించడం ఆనందగా ఉందన్నారు. ఈ సందర్భంగా తానా కార్యవర్గ సభ్యులకు పులివర్తి నాని ప్రత్యేక అభినందనలు తెలిపారు.

చైతన్యరథం

# నాలుగేళ్ల పాలనలో ప్రజలకు నరకం..

# రాష్ట్రానికి అప్పుల భారం...

- జగన్ నొక్కే బటన్లు ఆయన్ని కాపాడలేవు, - ప్రజలు నొక్కే బటన్‌తో సైకో శని వదులుతుంది, - దళితసీఐ మృతిపై పోలీస్ అధికారుల సంఘం ఎందుకు మాట్లాడదు

- టీడీపీ నేత యరపతినేని శ్రీనివాసరావు -



**అమరావతి (చైతన్యరథం):** సైకో పాలనలో నాలుగేళ్లపాటు ప్రజలు నరకం అనుభవించారని, పరిపాలన చేతగాని ఆర్థిక నేరస్తుడి చేతిలో రాష్ట్రం విలవిల్లాడుతోందని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేడు అన్నమో రామచంద్రా అనే దుస్థితి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. యువత ఉద్యోగాలు, ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పరిపాలన చేతగాని అసమర్థుడిని ముఖ్యమంత్రిని చేస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పటికే ప్రజలకు అర్థమైందన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వారి వేదన రోదన వినే నాథుడు లేకుండా పోయారు. పంట నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లి ఎంత పంట నష్టం జరిగింది...ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు అధికారులుగానీ, ప్రభుత్వ ప్రతినిధులుగానీ సేకరించింది లేదు. రైతుల వెన్నుతట్టి, వారి కన్నీళ్లు తుడవడానికి ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేకుండా పోయింది. టీడీపీ ప్రభుత్వంలో రైతులకు విత్తనాల నుంచి సబ్సిడీ రుణాలు, ఎరువులు, సూక్ష్మపోషకాలు, యంత్ర పరికరాలు అందించాము. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమాసాయం, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించామన్నారు.

రాష్ట్రంలో దళిత, బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలపై దాడులు, వేధింపులు నిత్యకృత్యమయ్యాయి. టీడీపీ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద భూమిలేని దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇచ్చింది. ఆ పథకాన్ని జగన్ రాగానే రద్దుచేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు. అన్నిరోగాలకు నవరత్నాలే మందని ప్రజల జీవితాల్ని రోడ్డున పడేశారు. జగన్ గొప్పగా చెప్పిన నవరత్నాలు ఒక్కొక్కటీ నేల రాలుతున్నాయి. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువుల్ని జగన్ రెడ్డి మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారు. నాడు-నేడు పేరుతో వారిపై పనిభారం పెంచి, వారి మరణాలకు కారకుడయ్యారు. ఉద్యోగాలు లేక, ప్రభుత్వ నోటిఫికేషన్లు లేక రాష్ట్రభవిష్యత్‌కు ఆశాకిరణాలుగా నిలవాల్సిన యువత పెడదారి పడుతోంది. విద్యార్థులకు విద్యను, యువతకు ఉపాధిని దూరం చేసి, వారిని గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు బానిసల్ని చేసి, రాష్ట్రాన్ని గంజాయిప్రదేశ్ గా మార్చిన ఘనుడు జగన్ రెడ్డే. తనదోపిడీ, అవినీతికోసం రాష్ట్రంలోని ప్రతివర్గాన్ని జగన్ నాశనం చేశారని యరపతినేని మండిపడ్డారు.

## పల్నాడులో జరిగిన దారుణాలపై స్పందించరే?

ప్రతి రెండు, మూడు రోజులకు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట దళితులు చనిపోతున్నారు.. మాస్కులు అడిగాడని డాక్టర్ సుధాకర్‌ని బలితీసుకున్నారని యరపతినేని ఆవేదన వ్యక్తం చేశారు. అదిమొదలు నిత్యం దళితులపై సైకోలా దమనకాండ కొనసాగుతూనే ఉంది. స్థానిక ఎమ్మెల్యే అక్రమమద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని ప్రశ్నించినందుకు గురజాల నియోజకవర్గంలో దోమతోటి విక్రమ్‌ను చంపేశారు. దళితుల రక్షణకోసం తీసుకొచ్చిన అట్రాసిటీ చట్టాన్ని వారిపైనే వినియోగిస్తూ, వారిని హింసిస్తున్నారు. దళితబిడ్డను చంపి, శవాన్ని డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ జైలునుంచి వచ్చేటప్పుడు ఘనస్వాగతాలు పలికారు. మహిళలపై జరిగే దారుణాలకు లెక్కేలేదు. గురజాలలోని తంగెడలో సుబ్బులు అనే బీసీ మహిళని కిరాతకంగా గొంతు కోసి చంపేశారు. గంటకో దాడి, పూటకో అత్యాచారం, రోజుకో హత్య అన్నట్టు సైకోపాలన సాగుతోంది. జరిగే దారుణాల వెనక అధికార పార్టీ నేతలు, కార్యకర్తలున్నా ముఖ్యమంత్రిలో చలనం ఉండదు. ఎంత దిగజారారు అంటే డబ్బు కోసం సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్నే కిడ్నాప్ చేయించారు. పల్నాడులో జరిగిన హత్యలు బయటకురాకుండా తొక్కేస్తున్నారు. కాసు మహేశ్ రెడ్డి సాగించిన అక్రమమైనింగ్ దెబ్బకు ఆ గోతుల్లో పడి 8 మంది చిన్నారులు చనిపోయారు. పల్నాడులో జరిగిన దారుణాలు, రాయలసీమలో కూడా జరగలేదు. మాచర్లలో తోట చంద్రయ్యను దారుణంగా రోడ్డుపై గొంతు కోసి చంపేశారు. పట్టపగలే రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొమ్మీలు, జరుగుతున్నాయి. రాష్ట్రాన్ని మరో బీహార్ గా మార్చిన సైకోపాలనకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందన్నారు.

## తన అవసరం, స్వార్థం కోసం జగన్ రెడ్డి ఎవరినైనా బలిచేస్తారు

రాష్ట్రంలో జరిగే దారుణాలపై ముఖ్యమంత్రి స్పందించరు సరే.. మరి పోలీస్ శాఖ కూడా చోద్యం చూడటం బాధాకరమని యరపతినేని అన్నారు. దారుణాలకు తోడు ప్రభుత్వం వేస్తున్న పన్నులతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఆఖరికి చెత్తపై, ఖాళీ స్థలాలపై కూడా పన్ను వేశారు. అన్ని పన్నులకు మూలం జేట్యాక్స్. ఆటో డ్రైవర్లకు (కొందరికే) సంవత్సరానికి పదివేలు ఇస్తూ, పోలీసులు, రవాణాశాఖాధికారులతో వారినుంచి సంవత్సరానికి రూ.30వేలు వసూలు చేస్తున్నారు. నూతన ఇసుక విధానం పేరుతో ప్రజలకు ముఖ్యమంత్రి ఇసుక దొరక్కుండా చేస్తే, మంత్రులేమో ఇళ్లు కట్టుకోవడం మానుకోండని ఉచిత సలహాలిస్తున్నారు. భారతి సిమెంట్ అమ్మకాల కోసం రాష్ట్రంలో జగన్‌రెడ్డి భారీ సిమెంట్ కుంభకోణానికి పాల్పడ్డారు. జేట్యాక్స్ పేరుతో ప్రతి సిమెంట్ కట్టపై నెలనెలా జగన్ రెడ్డికి ముడుపులు అందుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఒక దళిత కుటుంబానికి నెలకు రూ.200ల విద్యుత్ బిల్లువస్తే, ఇప్పుడు నెలకు రూ.2వేలు వస్తోంది. కోడికత్తి ఘటన జరిగినప్పుడు ఏపీ పోలీసులపై నమ్మకం లేదన్న జగన్ రెడ్డి, ఇప్పుడు అదే పోలీసుల్ని అడ్డం పెట్టుకొని భయం భయంగా బతుకుతున్నారు. ఏపీ పోలీసుల్ని అవమానించిన జగన్ రెడ్డి కోసం రాష్ట్ర పోలీసులు ఎందుకు పనిచేస్తున్నారు? వ్యవస్థల్ని కాపాడాల్సిన ఐ.ఏ.ఎస్. ఐ.పీ.ఎస్ లు 5ఏళ్ల పదవిలో ఉండే ముఖ్యమంత్రి చెప్పిందానికి తలాడించడం ఏమిటి? సవాంగ్ అన్నా.. సుబ్రహ్మణ్యం అన్నా అని గతంలో సీ.ఎస్. డీజీపీగా పనిచేసిన వారిని జగన్ రెడ్డి ఏం చేశాడో చూశారు కదా! జగన్‌రెడ్డి నవ్వు వెనక ఉండే విషాన్ని, దుర్మార్గపు ఆలోచనల్ని అధికారులు గుర్తించాలి. తాడిపత్రి సీఐ చనిపోతే రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం ఏంచేస్తోంది? సీదిరి అప్పలరాజు విశాఖపట్నంలో సీఐని కొడితే సంఘం ఎందుకు ప్రశ్నించలేదు. టీడీపీ ప్రభుత్వంలో అయిన దానికి, కానిదానికి నోరెత్తిన పోలీస్ సంఘంపెద్దలు, మాట్లాడితే చంద్రబాబుని, లోకేశ్ ని పనిగట్టుకొని విమర్శించిన వారు ఇప్పుడెందుకు నోరెత్తరు? మీపై నమ్మకం లేదన్న వ్యక్తికి సిగ్గు లేకుండా ఎలా సెల్యూట్ చేస్తున్నారు? జగన్‌రెడ్డి చెప్పినదానికి తలాడించి, నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే అధికారులందరూ జైలుకెళ్లాల్సిందే. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్‌రెడ్డి అవినీతికి సహకరించిన వారంతా జైలుకెళ్లారు. ఇప్పుడు చట్టాలు, రాజ్యాంగాన్ని కాదని జగన్ ఆదేశాలే పరమావధిగా పనిచేసేవారంతా కూడా తగిన మూల్యం చెల్లించుకుంటారు. జగన్ అండతో వీరంగంవేసే ఐపీఎస్‌లు, కొందరు పోలీస్ అధికారులు భవిష్యత్ లో వీధుల్లో పరిగెత్తాల్సి వస్తుందని గుర్తుంచు కోండి.

## కల్తీ మద్యంతో 60 నుంచి 70వేలమంది చనిపోయారు.

జగన్‌రెడ్డి రాష్ట్రంలో అమ్ముతున్న కల్తీమద్యం తాగి ఇప్పటికే 60 నుంచి 70వేల మంది చనిపోయారని యరపతినేని అన్నారు. దాదాపు 2లక్షలమంది కాళు చేతులు చచ్చుబడి మంచాలకే పరిమితమయ్యారు. యువతను, విద్యార్థుల్ని మద్యం, మాదకద్రవ్యాలకు బానిసల్నిచేసి తన ఖజానా నింపుకుంటున్న జగన్‌రెడ్డి ఏం బాగుపడతారు? చంద్రబాబు హయాంలో అభివృద్ధిలో తొలిస్థానంలో నిలిచిన రాష్ట్రం నేడు అన్నిరంగాల్లో అథోగతిపాలైంది. ప్రశ్నించే వారిపై, టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిన సీఐడీ అధికారులు ఇప్పుడెక్కడున్నారు. జగన్ మెప్పుకోసం పాకులాడినవారంతా, తలెత్తుకొని తిరగలేక ముఖం చాటేస్తున్నారు. క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదం ప్రజల్లో మొదలైంది. జగన్ నొక్కే బటన్లకు ప్రజలు పడిపోరు. రేపు ఎన్నికలు వచ్చినరోజున జనం నొక్కే బటన్ తో సైకోరెడ్డి రాష్ట్రంనుంచి శాశ్వతంగా దూరమవుతారని యరపతినేని అన్నారు.

## సీమకు చేసింది శూన్యం.

టీడీపీ ప్రభుత్వంలో రాయలసీమలో నీళ్లు పారించాము.. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు రాయలసీమకు నీళ్లిచ్చి, రతనాలసీమగా మార్చారని యరపతినేని అన్నారు.

15లో

# అణగారిన వర్గాల అభ్యున్నతికి జగజ్జీవన్ ఎనలేని కృషి

**- కొనియాడిన టీడీపీ నేతలు -**



**అమరావతి (చైతన్యరథం):** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, రాజకీయాలంటే అణగారిన వర్గాలను వృద్ధిలోకి తీసుకురావడమేనని నమ్మి, ఆచరణలో చేసి చూపించిన మహనీయుడు జగజ్జీవన్ రామ్ అని టీడీపీ నేతలు కొనియాడారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్‌ల బాటలోనే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కూడా దళితవర్గాల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్నారని శ్లాఘించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం బాబూ జగజ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించినవారిలో టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య, శాసనసభ్యులు డోలా బాలవీరాంజనేయ స్వామి, మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పితాని సత్యనారాయణ, పత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, చిరంజీవులు, శ్రీరామ్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్, పార్టీ సీనియర్ నాయకులు బేబీ నాయన, ఏ.వీ.రమణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, కోడూరి అఖిల్, పరుచూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితరులు ఉన్నారు.

భారతదేశ ఉపప్రధానిగా సేవలందించి, తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, అణగారిన వర్గాల కోసం బాబూ జగజ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్య సామాన్యమైనదని కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బాబూ జగజ్జీవన్ రామ్, బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల ఆశయాలను కొనసాగిస్తూ, వారు చూపిన బాటలోనే తెలుగుదేశం పార్టీ దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తీవ్రమైన కృషిచేస్తోందన్నారు. టీడీపీ తరుపున, దళితుల తరుపున ఆ మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తున్నామన్నారు.

భారతదేశ నాయకుల్లో అణగారిన వర్గాలకోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధంతిని జరుపుకుంటున్న తరుణంలో ఆయన చేసిన సేవల్ని ప్రతిఒక్కరూ స్మరించుకోవాలి. అణగారిన వర్గాల అభ్యున్నతికోసమే చంద్రబాబు పేదరికంలేని సమాజాన్ని సృష్టించాలని నిర్ణయించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వపాలన ఉంటుందన్నారు.

జాతిపిత బాపూజీని ఎంతగొప్పగా, ఘనంగా గౌరవించుకొని స్మరించుకుంటామో, అదేవిధంగా అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రామ్ లను భారతజాతి నిత్యం స్మరించుకోవాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బాపూజీ తర్వాత బాబూజీ అని పిలిపించుకున్న మహానుభావుడు జగజ్జీవన్ రామ్. కేంద్ర ప్రభుత్వంలో ఏపదవి చేపట్టినా, ఆ పదవులకు వన్నె తెచ్చిన గొప్పవ్యక్తి జగజ్జీవన్ రామ్. దళితులకు ఇతర వర్గాలతో సమానమైన గౌరవం, స్వేచ్ఛ, కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం మరువలేనిది. అలాంటి గొప్పనాయకుడి ఆశయాలు, ఆలోచనలకు కొనసాగింపుగా తెలుగుదేశం పార్టీ దళిత, బడుగు బలహీనవర్గాల కోసం పనిచేస్తోందన్నారు.

రాజకీయాలంటే అన్నివర్గాలకు సమానన్యాయం చేయడమేనని బలంగా నమ్మి, ఆచరణలో చేసి చూపించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని మాజీమంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. బ్యాక్ లాగ్ ఎస్సీ పోస్టుల భర్తీలో జగజ్జీవన్ రామ్ చూపిన చొరవ ఎందరో దళితుల్ని ఉన్నత స్థానాల్లో నిలిపింది. దళిత, బడుగు, బలహీనవర్గాల కోసం నేటితరంనేతలు పాటుపడుతున్నారంటే దానికి కారణం జగజ్జీవన్ రామే. ఆయన స్ఫూర్తితో తెలుగుదేశంపార్టీ ఎస్సీ వర్గంలోని మా దిగల కోసం ప్రత్యేకరిజర్వేషన్లు తీసుకొచ్చిందన్నారు.

## దోచుకోవడమే వైసీపీ నాయకుల అసలు లక్ష్యం

**- మట్టిని సైతం వదలని వైసీపీ నేతలు -**

**- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు -**



**నూజివీడు (చైతన్యరథం) :** కులం చూడం, రాజకీయాలు చూడం, ప్రాంతాలు చూడమని ఎన్నికల ముందు ప్రజల్ని నమ్మ బలికిన జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చాక కులం, ప్రాంతం, మతాలతో రాజకీయాలు చేస్తున్నారని నూజివీడు నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మండిపడ్డారు. గురువారం చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామం లో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్రబోయిన మాట్లాడుతూ... నూజివీడు నియోజకవర్గంలో మట్టి మాఫియా రాజ్యమేలుతోందని, జగనన్న కాలనీలకు మేరక పేరుతో అధికార పార్టీ నాయకులు మట్టి మాఫియాగా మారి దోచుకుంటున్నారని అన్నారు. ఒక్కో ట్రక్కు మట్టిని 600 నుంచి 800 వరకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు ఇసుకను అక్రమంగా దోచేస్తూ సొమ్ము చేసుకుంటుంటే... గ్రామాల్లో మరికొంత మంది వైసీపీ కార్యకర్తలు మట్టిని దోచుకుంటున్నారని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం జగన్‌రెడ్డి హడావిడి చేస్తున్నారని వాస్తవానికి టీడీపీ హయాంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన అన్ని గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. జగన్ పాలనలో కొత్తగా రాష్ట్రానికి వచ్చిందేమి లేదని, పాత పథకాలకు కొత్త పేర్లు పెడుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు టీడీపీ మహానాడు వేదికగ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.1,22,000 మేర లబ్ధి కలుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల పాలనలో ప్రజలకు నరకం.. రాష్ట్రానికి అప్పుల భారం...

**14వ పేజీ తరువాయి...**

అక్కడి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించారు. రాయలసీమ సింహాలమని చెప్పుకునేవాళ్లు సీమకు చేసింది శూన్యం. సొంతబాబాయ్‌ని మీరేచంపి, సాక్షిలో చంద్రబాబుపై, టీడీపీపై నిందలేశారు. ఇప్పుడు ఎవరు చంపారో తెలిశాకకూడా అవినాశ్ రెడ్డిపేరు, భాస్కర్ రెడ్డిపేరు ఎందుకు రాయరని ప్రశ్నించారు.

### తల్లిని అవమానించినవారిని లోకేశ్ వదలిపెట్టడు.

నారా లోకేశ్ పుట్టుకతోనే బంగారు స్పూన్‌తో పుట్టాడు.. స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో చదివాడు. జగన్‌రెడ్డి పదో తరగతి ప్రశ్నపత్రాలు దొంగిలించి జైలుకెళ్లాడు. లోకం తెలియని లోకేశ్ అని ఎద్దేవాచేశారు...అలాంటివాడు మీ లోకల్ ప్లేస్ కు వచ్చి, మిమ్మల్ని నిద్రపోనీయకుండా చేస్తున్నాడు. మైక్ తీసేస్తే స్టూల్ ఎక్కి మాట్లాడాడు... నడవకుండా అడ్డుకుంటే, రెట్టించిన ఉత్సాహంతో 1900 కిలోమీటర్లు నడిచాడు. లోకేశ్ నడుస్తుంటే వైసీపీనేతలు, కార్యకర్తల ప్యాంట్లు తడిసిపోతున్నాయి.

రాజకీయంగా హద్దులు దాటి, తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ప్రకారం తన తల్లిని అవమానించిన వారిపై లోకేశ్ వేటుపడక తప్పదని యరపతినేని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నిన్న ఢిల్లీ వెళ్లి, ముందస్తు ఎన్నికలకు వెళతామని చెప్పడానికి కారణం ప్రజల్లో తన పరువు పోయిందనే.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్ రెడ్డి ఇంటికెళ్లడం ఖాయం. ఏ స్థాయి అధికారులైనా సైకోని నమ్మి, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు. అప్పుల ఊబినుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడం కోసం, ప్రజలంతా చంద్రబాబుతో కలిసి నడవాల్సిన సమయం వచ్చింది. లోకేశ్ ఎంత పట్టుదల, కసితో పనిచేస్తున్నాడో ప్రజలకు అర్థమైంది. ముఖ్యమంత్రి ఇలాఖా కడపలోలోనే లోకేశ్ దుమ్మురేపాడు. ఉగ్రనరసింహుడి రూపంలో ఉన్న లోకేశుడిని చూసి వైసీపీనేతలు, కార్యకర్తలు నిద్రలేకుండా భయంభయంగా బతుకుతున్నారని యరపతినేని ఎద్దేవాచేశారు.

# చంద్రబాబు గెలుపు చారిత్రక అవసరం

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు -**



**నేటి (07-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు**

**జోన్-1లో..**

విజయనగరం పార్లమెంట్‌లోని రాజాం నియోజకవర్గం బొబ్బిలి రోడ్ శ్రీ పోలిపల్లి పైడితల్లి దేవాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2లో..**

కాకినాడ పార్లమెంట్ లోని కాకినాడ పట్టణంలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3లో..**

విజయవాడ పార్లమెంట్ లోని తిరువూరు నియోజకవర్గం వినగడప గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4లో..**

చిత్తూరు పార్లమెంట్ లోని పలమనేరు నియోజకవర్గం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5లో..**

కర్నూలు పార్లమెంట్ లోని మంత్రాలయం నియోజకవర్గం తారాపురం గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**అమరావతి (చైతన్యరథం):** ఈ రాష్ట్రం గెలవాలంటే టీడీపీ గెలవాలి.. బీసీలు గెలవాలంటే టీడీపీ రావాలి.. ఎస్సీలు గెలవాలంటే టీడీపీ రావాలి.. చంద్రబాబు గెలవడం ఇప్పుడు చారిత్రక అవసరం అని ప్రజలకు అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర కాకినాడ పార్లమెంటు పరిధిలోని పిఠాపురం బహిరంగ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనలో ఎన్నో అవమానాలు, వేధింపులు ఎదుర్కొన్నామని చెప్పారు. టిడిపిని ఇబ్బంది పెట్టాలని, చంద్రబాబును వేధించాలని జగన్ రెడ్డి ఎన్నో ప్రయత్నాలు చేశాడని, అయినప్పటికీ కార్యకర్తల అండతో తిరిగి టిడిపి నిలదొక్కుకుందని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి స్వర్ణయుగం చూపించారని చెప్పారు. లోటు బడ్జెట్లో ఉన్న రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనుడు చంద్రబాబు అని చెప్పారు. 2019 ఎన్నికలలో జగన్ రెడ్డికి ఓట్లేసి ప్రజలు తప్పు చేశారని అయన పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న వ్యక్తికి అధికారం కట్టబెట్టడం తప్పు కాదా అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ఎన్నికలలో ఎక్కడికి వెళ్ళినా నా ఎస్సీలు, నా బిసిలు అని చెప్పిన జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఎస్సీ, బిసిల సంక్షేమానికి ఎగనామం పెట్టారని ఆయన విమర్శించారు. ఎస్సీ, బిసిలను వేధించడానికి వైసీపీ నేతలు పోటీ పడుతున్నారని విమర్శించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన నివేదికలో ఎస్సీ, ఎస్టీ, బిసిలపై వేధింపుల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. ఏటా ఐదు లక్షల ఇళ్ళు నిర్మిస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఆ లెక్కన ఈ నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్ళు కట్టాలని, కానీ 20 ఇళ్ళు కూడా జగన్ రెడ్డి కట్టలేదని ఆయన ఆరోపించారు. దశల వారీగా మద్యనిషేధం చేస్తానని మహిళలను మోసగించిన జగన్ రెడ్డి బూమ్ బూమ్ బీర్లు, ప్రెసిడెంట్ మెడల్ విస్కీ అమ్మి ఏటా 26 వేల కోట్ల ఆదాయం లాక్కుంటున్నాడని మండిపడ్డారు. మద్యం, ఇసుక అక్రమ అమ్మకాలతో సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలించుకుపోతున్నాడని అయన ఆరోపించారు. ఇటువంటి మోసగాడిని గద్దె దించడమే కాదు... వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. రాజమండ్రి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీగా మారిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, ఎక్కడ ఇసుక దొరుకుతుంది.. ఎక్కడ కబ్జాకు భూములు దొరుకుతాయని వెదుక్కుంటున్నారని ఆయన మండిపడ్డారు. కాకినాడ ఎమ్మెల్యే దోపిడీపై పత్రికల్లో వస్తున్న కథనాలను అయన ఉదహరించారు. మహిళలకు మహిళాశక్తి, యువతకు యువగళం, రైతులకు అన్నదాత, బిసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్.. ఇలా అందరికీ సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన చంద్రబాబును గెలిపించుకోవాలని ఆయన కోరారు. పిఠాపురం నుండి పిలుపునిస్తున్నాం... రండి.. కదలిరండి.. అని ఆయన పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న మత్స్యకారుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. ఇటువంటి దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి పాలనలో ఉండడం మన దురదృష్టమన్నారు. అందరూ లిస్టులు రాయండి.. వైసీపీ వాళ్ళకి వడ్డీతో సహా తిరిగిచ్చేద్దాం. ఆ సెటిల్మెంట్లు పూర్తయ్యాకే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చక్కబెడదామని అచ్చెన్నాయుడు చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పిఠాపురంలో రికార్డు స్థాయి మెజారిటీతో వర్మ గెలుపు ఖాయమని చెప్పారు.

**జోన్ -1లో..**

విజయనగరం పార్లమెంట్ పరధిలోని చీపురుపల్లి నియోజవకర్గంలో పార్టీ ఇంచార్జి కిమిడి నాగార్జున అధ్వర్యంలో గురువారం బస్సుయాత్ర జరిగింది. యాత్రకు ముందు అచ్యుతాపురం జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం గడిగెడ్డ రిజర్వాయర్‌ను సందర్శించి సెల్ఫీ ఛాలెంజ్ చేసారు. గరివిడిలో ఉన్న వెటర్నరీ కళాశాలను సందర్శించారు. భోజన విరామం అనంతరం చీపురుపల్లిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సందర్శించిన పార్టీ నాయకులు, గరివిడి, రేగటి, చినబంటుపల్లి మీదుగా మెరకముడిదాం మండలం గర్భాం గ్రామంలో ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు, గుమ్మిడి సంధ్యారాణి, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు కొండ్రు మురళీమోహన్, డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు, కోళ్ల లలిత కుమారి, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తెంటు లక్ష్మి నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి రామ్మల్లిక్ నాయుడు, ముఖ్య నాయకులతో పాటు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

17లో





# చంద్రబాబు గెలుపు చారిత్రక అవసరం





16వ పేజి తరువాయి...

**జోన్ 2లో..**

భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర గురువారం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జరిగింది. గురువారం ఉదయం పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ రథయాత్ర నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ మంత్రి ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. అక్కడ నుండి ఉప్పాడ కొత్తపల్లి మండలం ఉప్పాడ హార్బర్ సందర్శించి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం ఉప్పాడ బీచ్‌లో కోతకు గురౌతున్న ప్రాంతాన్ని సందర్శించి పిఠాపురం మెయిన్ రోడ్ లోని అంబేద్కర్ సెంటర్లో విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు నివాళు లర్పించారు. పిఠాపురం టౌన్ బంగారమ్మ రావిచెట్టు సెంటర్ వద్ద సాయంత్రం 3.30 గం.లకు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ... సంపదను సృష్టించి సంక్షేమం పేరిట ప్రజలకు పంచడం చంద్రబాబుకు తెలిస్తే, సంపదను దోచుకోవడం జగన్ రెడ్డికి తెలుసునని చెప్పారు. వెయ్యి కిలోమీటర్ల తీరప్రాంతాన్ని జగన్ రెడ్డి తన అనుచరగణానికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. గుజరాత్ తదితర రాష్ట్రాలలో కాలుష్యకారక పరిశ్రమలు లేవని, కానీ మన తూర్పుతీరంలో ఈ పరిశ్రమలకు స్వాగతం పలుకుతున్నాడని మండిపడ్డారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ... టిడిపి ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తే.. వైసీపీ పాలకులు బూతుల మంత్రులుగా మారారని ఆమె మండిపడ్డారు. అవ్వ తాతల బుగ్గలు నిమిరి వృద్ధాప్య పింఛన్ రూ.3000 చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు పెంచుకుంటూ పోతానంటూ దశల వారీగా రూ.2750 చేశాడని విమర్శించారు. ఇది మాట తప్పి.. మడమ తిప్పడం కాదా అని ఆమె నిలదీశారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీని గెలిపించుకోవాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిఠాపురానికి టిడిపి హయాంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫిషింగ్ హార్బర్ ఇచ్చామని, వాటిని వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో బిసి సంక్షేమం కొడిగట్టిందని విమర్శించారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ.. నాలుగేళ్ల వైసీపీ అరాచక పాలనకు వ్యతిరేకంగా ఇటు చంద్రబాబు, అటు లోకేష్ బాబు చేస్తున్న పోరాటం ప్రజలలోకి వెళ్ళిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ఆయన కోరారు.

టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... టీడీపీ మినీ మేనిఫెస్టోను వైసీపీ నుండి కాపీ కొట్టామని పేటిఎం బ్యాచ్ చేస్తున్న విమర్శలను తిపికొట్టారు. సంక్షేమ పథకాలు పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుండి అని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, చంద్రబాబు అధికారంలోకి వస్తే సంపద సృష్టించి సంక్షేమం పంచుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, చిక్కాల రామచంద్రరావు, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, వల్లమిల్లి రామకృష్ణారెడ్డి, దాట్ల బుచ్చిబాబు, పెందుర్తి వెంకటేష్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, కాకినాడ రూరల్ టిడిపి నాయకులు పెంకే శ్రీనివాసబాబా, వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 4లో..**

చిత్తూరు పార్లమెంట్, పూతలపట్టు నియోజకవర్గంలో బస్సు యాత్ర అట్టహాసంగా జరిగింది. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత జెండా ఆవిష్కరించి, అగరంపల్లి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నుంచి యాత్ర ప్రారంభించగా తిరణంపల్లిలో మహిళలు ఘన స్వాగతం పలికారు. తదనంతరం, మద్దిపట్లపల్లి గ్రామంలో అతిథులకు సన్మానాలు, ఇదే గ్రామంలో స్కూల్ భవనం పెచ్చులూడిపోతున్న వాటిని ఇంచార్జ్ సెల్ఫీ తీసి నాడు నేడు ఇదేనా అని జగన్‌కు సవాల్ విసిరారు, తదనంతరం చింతగుమ్మ పల్లెలో గ్రామ దేవత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, తర్వాత వైఎస్ గేట్ లో జెండా ఆవిష్కరించి, ప్రసంగించారు, రత్నగిరి గ్రామంలో అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. తదనంతరం హంద్రీనీవా కాలువ దుస్థితిని సెల్ఫీ తీసి చాలెంజ్ విసిరారు, ఐరాలలో ఘన స్వాగతం కేరళ డ్రమ్స్, మేళ్ల వాయిద్యాలతో, కోలాట్లతో, భజనలతో స్వాగతం పలికారు, అదే గ్రామంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణలు చేశారు, అదే దారిలో వరి నాట్లు వేస్తున్న కూలీలతో కొంతసేపు నాయకులు ముచ్చటించారు, ఐరాల మసీదులో అల్లా ఆశీర్వాదాలు పొందారు, పేరయ్య గారి పల్లె బస్సు యాత్ర ప్రతినిధులకు అపూర్వ స్వాగతం పలికారు. ఇరువారం పల్లిలో గుమ్మడికాయలతో దిష్టి తీసి స్వాగతం పలికి సందడి చేశారు, తదుపరి ఎల్లంపల్లిలో రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మురళీమోహన్, అమర్నాథ్ రెడ్డి, పరసా రత్నం, సుగుణమ్మ, బి ఎన్ రాజసింహులు, నరసింహ యాదవ్, కోదండ యాదవ్, గిరిధర్ బాబు, ఎన్ పీ జయప్రకాష్, మనీ నాయుడు కాణిపాక టెంపుల్ మాజీ చైర్మన్, వెంకటేశ్వర చౌదరి మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, దిలీప్ చౌదరి, మురార్జీ, అరుణ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, లతా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, ధరణి ప్రకాష్ బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు, మధుసూదన్ రావు నియోజకవర్గ ట్రేడ్ సెల్ అధ్యక్షులు, శ్రీధర్ వర్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

**జోన్ 5లో..**

కర్నూలు పార్లమెంట్, ఆదోని నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జి కే మీనాక్షి నాయుడు అధ్వర్యంలో నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలోని ముఖ్యనాయకులు, స్థానిక నాయకులతో కలిసి గుమ్మడికాయ కొట్టి హారతి ఇచ్చి బస్సుయాత్రను మీనాక్షి నాయుడు ప్రారంభించారు. బస్సు యాత్ర ప్రారంభం నుండే భారీ ఎత్తున సుమారు 1000 మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. నారాయణపురం గ్రామం దగ్గర స్థానిక కార్యకర్తలతో సమావేశం అనంతరం ధనాపురం గ్రామం చేరుకొని అక్కడ స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం ఆదోని - మంత్రాలయం రహదారిపై టిడిపి హయాంలో కట్టిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి ను చూపెడుతూ నాయకులు సెల్ఫీ తీసుకున్నారు. అక్కడ నుండి పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు అక్కడికి చేరుకొన్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అక్కడ నుండి అంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించిన అనంతరం దివాన్ సాహెబ్ తిక్కస్వామి దర్గాను సందర్శించి అక్కడ ముస్లిం సోదరులతో సమావేశమయ్యారు. అనంతరం కపటి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. కార్యక్రమం మొదలు నుంచి చివరి వరకు కూడా బస్సుకు ముందుగా మోటార్ సైకిళ్ల ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో ప్రతి పాయింట్ దగ్గర భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్సీ ఎన్.ఎం.డి ఫరూక్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు కేఈ ప్రభాకర్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీలు కె.ఇ.శ్యాం కుమార్ (పత్తికొండ), అకేపోగు ప్రభాకర్ (కోడుమూరు), పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కోట్ల సుజాతమ్మ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కె.భూపాల్ చౌదరి, నియోజకవర్గం ముఖ్య నాయకులు కె.ఉమాపతి నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పి.జి.నరసింహులు యాదవ్, నంద్యాల నాగేంద్ర, యాదవ్, పి.జి.రాంపుల్లయ్య యాదవ్, మాజీ ఫుడ్ కార్పోరేషన్ సభ్యురాలు గుడిసె క్రిష్ణమ్మ, పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్షుడు అఫ్సర్ బాష (మైనారిటీ) రామాంజనేయులు (టి.ఎన్.ఎస్.ఎఫ్), షేక్ ముంతాజ్ (మహిళా) ఆది శేషిరెడ్డి (రైతు) రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు అల్తాఫ్ (మైనారిటీ కమిటీ), పెద్ద అయ్యన్న (రైతు కమిటీ), అన్ని మండలాల మండలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

- భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలి
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలి
- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



**మామిడికుదురు(చైతన్యరథం):** ఇటీవల మహానాడులో ప్రకటించిన మొదటి విడత సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకు వెళ్లడమే లక్ష్యమని, భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపునిచ్చారు. గొగన్న మఠం గ్రామంలో నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు సాగి పాపయ్యరాజు ఇంటి వద్ద జరిగిన మామిడికుదురు మండలం ఏడు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడు తూ.. జులై 13వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు మామిడికుదురు గ్రామం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాసరావు ఇంటి వద్ద నుండి ప్రారంభించ బడుతుందని, ఈ కార్యక్రమంలో జోన్ 2 టీడీపీ ముఖ్య నాయకులు అంతా పాల్గొంటారన్నారు. ఈ యాత్ర ద్వారా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మహానాడులో ప్రకటించిన మొదటి విడత సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకువెళ్లాడంతో బాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ యాత్ర కొనసాగుతుందని రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు పరిపాలనతోనే ఒక గ్యారంటీ ఉంటుం దని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. సాయంత్రం 5 గంటలకు యంజి గార్డెన్ లక్కవరంలో సభ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొనాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సాగి పాపయ్యరాజు, ఈలి శ్రీనివాసరావు, గుబ్బల శ్రీనివాస్, వర్ధినీడి బాబ్జి, సాగి సత్యనారాయణ రాజు, భూపతిరాజు రంగరాజు, సాగి బాబ్జిరాజు, సాగి సుబ్బరాజు, లంకే శ్రీనివాస్, ముత్యాల నాగన్న, కడలి కృష్ణమోహన్, ఉండ్రు శ్రీరామారావు, ఎరుబండి బాబీ, సాగి శివ, సాగి సాయిబాబా రాజు, సాగి సాయి బాబు వర్మ, ఆకుమర్తి ఏడుకొండలు, నేల పుష్పకుమార్, కోదేళ్ల అజయ్, మామిడిశెట్టి రాంబాబు, కుంపట్ల బాబ్జి, మానేపల్లి రామకృష్ణ, కొల్లు వీర్రాజు, చింత రమేష్, బర్రె వెంకటరమణ, కడలి రమేష్, గుబ్బల కృష్ణ, చాగంటి స్వామి, తదితరులు ఉన్నారు.

## పేదలను సంపన్నులను చేయడమే మిని మేనిఫెస్టో ఉద్దేశ్యం!

- ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసిన తంగిరాల సౌమ్య
- ఒక్క ఛాన్స్ అంటూ ప్రజానీకానికి వేటు వేశాడు జగన్‌రెడ్డి
- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ మాజీ శాసన సభ్యురాలు



**చందర్లపాడు(చైతన్యరథం):** పేదలను సంపన్నులను చేయడమే చంద్రబాబు ముఖ్య ఉద్దేశ్యమని అందుకే మహానాడు మినీ మేనిఫెస్టో లో మహాశక్తి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు భరోసా ఇచ్చారని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. పొక్కునూరు గ్రామం నందు బుధవారం నాడు గ్రామ ప్రజలు, మహిళలు మరియు తెదేపా శ్రేణులతో కలిసి "భవిష్యత్తు - గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ తెలుసుకుంటున్న మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఇంటింటికి తెదేపా శ్రేణులతో కలసి వెళ్లి ప్రజలకు అధికారంలోకి వస్తే ఇచ్చే పథకాలను వివరించారు. రైతన్నలు వ్యవ సాయ పనులతో సతమతమయ్యే ఈసమయంలో. పంట పెట్టుబడు లకై పెళ్ళాం పుస్తెలు చేతబట్టి రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి తీసు కొచ్చాడు ఈ జగన్ రెడ్డి అని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు కావు అవి రైతు భోగస్ కేంద్రాలు. రైతన్నలు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం. గ్రామాలలో/వాడలలో తిరుగుతుంటే ఒక్క ఛాన్స్ మాయతో జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజానీకానికి వేశాడు వేటు.

రాష్ట్ర ప్రభుత్వం పన్నుల భారంతో సామాన్య మానవుడిని పొడుస్తుంది పోటు అంటున్నారు. ప్రజలలో వైసీపీ పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఇంటింటికి వెళుతూ వైసీపి పార్టీ పనితీరు గురించి అడిగితే ఇదేం ఖర్మ మాకు అంటు న్నారు..కరెంటు చార్జీల పెంపు, ఆర్టీసీ చార్జీల పెంపు, నిత్యవసరాల ధరలు అన్ని సామాన్య మానవుడికి ప్రాణ సంకటంగా మారాయి. రాష్ట్ర ప్రజానీకం ఒక్క ఛాన్స్ మాయతో ఈ నాలుగేళ్ల కాలంలో జరిగిన అన్యాయాన్ని, అక్రమాలను, అరాచకాలను గుర్తించి వైసీపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి.

## మహనీయుడు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు



**గుడివాడ( చైతన్యరథం):** డా.బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజక వర్గ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచర్ల సుధాకర్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు వాసే మురళి, మద్దాలి ఇసాక్, వేసపోగు సుందరయ్య, వేసపోగు ఏసోబు, దాసు శ్యాంప్రసాద్, దొండపాటి మహేష్, అద్దంకి కమల, అద్దంకి మాణిక్యాలరావు, కొడాలి బాలు అయినంపూడి సురేష్,పరిసిపోగు పోలయ్య,జుజ్జువరపు వీరభద్రరావు, కోట్రా మరియ దాసు,దాసు శ్యాం ప్రసాద్, మజ్జాడ నాగరాజు,వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణా రావు,బాలసాని భవాని,పొగిరి రమణ,షేక్ సర్కార్,షేక్ జానీ, జాటీన్, రఫి, నిమ్మగడ్డ కృష్ణారావు, దారపురెడ్డి శేషు, శొంఠి రామకృష్ణ, పొలాసి ఉమ్మయ్య, రెడ్డిఅప్పరావు, రెడ్డి షణ్ముక్, గుమ్మడి వెంగయ్య, మెరుగుమాల బ్రమ్మయ్య, రోజా.మార్క్ రాజు,పమిడి సుబ్రహ్మణ్యం, బూరాడా మధు, తదితర నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



బుట్టాయిగూడెం క్యాంప్‌ఆఫీస్‌లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రావమ్ వర్ధంతి సందర్భంగా పోలవరం నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మడపం కనపరాజు, ఏలూరు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొబ్బర ఎలీషా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్‌కు ప్రత్తిపాటి ఘన నివాళి



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమంలో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. టీడీపీ నేతలతో కలిసి బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్తిపాటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యా, రాజకీయవేత్త అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం, కులరహిత సమాజం కోసం పోరాడిన గొప్ప ఆదర్శ నేతని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బాబూ జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చి జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని జాతీయ స్థాయి రాజకీయాల వరకు ఎదిగి కార్మికశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవ చేశారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు, ఆలోచనలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఆనాడు ఎన్టీఆర్, ఈనాడు చంద్ర బాబు అణగారిన వర్గాల అభ్యున్నతికి, పేదరికం లేని సమాజం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా టీడీపీ కృషి చేస్తోంది. దళిత సమాజా భివృద్ధికి టీడీపీ చిత్తశుద్ధితో పాటుపడుతోంద న్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెనబడిన వర్గాల అభ్యన్నతికి కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్‌రామ్

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ



కామవరపుకోట(చైతన్యరథం): వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమం'యోధుడని, సంఘ సంస్కర్త అని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ అన్నారు. కామవరపు కోట మండల టీడీపీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, టీడిపి దళిత నాయకులు బాబూజీ చిత్ర పటానికి పుష్పగుచ్ఛాలు వుంచి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఘంటా మురళీ మాట్లాడుతూ.. బీహార్‌లోని వెనుక బడిన వర్గాల నుంచి వచ్చిన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధు డని, సంఘసంస్కర్త అని, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వ హించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో బాలయ్యకు ఘనస్వాగతం పలికిన అభిమానులు



అమెరికా / గుంటూరు (చైతన్యరథం): నేటి నుంచి మూడు రోజుల పాటు అమెరికాలోని న్యూయార్క్ నగరంలో నిర్వహించే తానా సభల్లో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా సినీ నటుడు, హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అమెరికా తరలి వెళ్లారు. ఈ నేపథ్యంలో భారతకాలమాన ప్రకారం గురువారం తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ రవి పొట్లూరి, నాట్స్ మాజీ ప్రెసిడెంట్ మన్నవ మోహన్ కృష్ణ, తానా కాన్ఫరెన్స్ అడ్వైజర్ జానీ నిమ్మలపూడి, సతీష్ మేక తదితరులు బాలకృష్ణకు ఘనస్వాగతం పలికారు.

నందమూరి బాలకృష్ణకు న్యూయార్క్ విమానాశ్రయంలో మోహన కృష్ణ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీగా నందమూరి బాలకృష్ణను తోడ్కొ ని వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ ఆర్ ఐ సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ జీవిత విధానం ఆదర్శప్రాయం

- కేశినేని భవన్‌లో జగ్జీవన్‌కు ఘన నివాళి
- పాల్గొన్న టీడీపీ అధ్యక్షులు నెట్టేం రఘురాం, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరిసపోగు రాజేష్



విజయవాడ (చైతన్యరథం): భారతదేశ వ్యాప్తంగా దళిత, బహుజనులకు స్ఫూర్తిగా నిలిచిన బాబు జగ్జజీవన్ రామ్ జీవిత విధానం మనందరికీ గర్వకారణమని టీడీపీ అధ్యక్షులు నెట్టేం రఘురాం అన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ నందు కీర్తిశేషులు బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టేం రఘురాం, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరిసపోగు రాజేష్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెట్టేం రఘురాం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడినిగా, 40 సంవత్సరాలు పాటు ఎంతో నిబద్ధతతో అనేక శాఖలకు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా, భారతదేశ వ్యాప్తంగా దళిత, బహుజనులకు స్ఫూర్తిగా నిలిచిన బాబు జగ్జజీవన్ రామ్ జీవిత విధానం మనందరికీ గర్వకారణమన్నరు. బహుజనులకు అభ్యున్నతికి బాబుజీ చేసిన కృషికి కీర్తిస్తూ, భావి తరాలకు వారి సేవలను తెలుసుకుని స్ఫూర్తి పొందాలని నాడు ఎన్టీఆర్ హైదరాబాద్‌లో వారి శిలా విగ్రహం ఏర్పాటు చేశారు. దళిత బహుజనలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ, పశ్చిమ నియోజకవర్గ నాయకులు ఎమ్మెస్ బేగ్, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరపల్లి ఆంజనేయులు, పశ్చిమ నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, కొట్టేటి సరిత, శిరంశెట్టి నాగేంద్ర మైలపల్లి రాజు, బడుగు వెంకన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు, జిల్లా ఐటీడిపి అధ్యక్షుడు అద్దేపల్లి శివ, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు ధనేకుల సుబ్బారావు, బూర కనకారావు, నందం భవానీ ప్రసాద్, భోగవల్లి నాగబాబు, ఇర్పాని హనుమంతరావు, పైలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

- టీడీపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు
- ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకున్న నారా లోకేష్
- నారా లోకేష్ సొంత నిధులతో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నూతన రెయిలింగ్, గ్రానైట్ ఫ్లోరింగ్ ఏర్పాటు

**మంగళగిరి (చైతన్యరథం)** : బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నారా లోకేష్ సొంత నిధులతో ఏర్పాటు చేయించిన నూతన రెయిలింగ్, ఫ్లోరింగ్‌ను జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. నవ భారత సమాజ నిర్మాత, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 37వ వర్ధంతి సందర్భంగా ఆయన వర్ధంతి వేడుకలను మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశంపార్టీ అధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ దగ్గర ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పలువురు నేతలు, దళితులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఎమ్మెస్సెస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనర్‌బాబు మాట్లాడుతూ... మంగళగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం చుట్టూ రెయిలింగ్, గ్రానైట్ ఫ్లోరింగ్ ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు చెప్పారు. నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం సుమారు 2 లక్షల 50 వేలు రూపాయలతో విగ్రహం చుట్టూ రైయిలింగ్, గ్రానైట్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయించినట్లు మైనర్ బాబు తెలిపారు. సంవత్సరం క్రితం స్థానిక ఎమ్మెల్యే ఆర్కేను విగ్రహం అభివృద్ధికి సహకారంచాలని కోరినప్పటికీ స్పందించకపోవడంతో విగ్రహా కమిటీ సభ్యులందరం వెళ్ళి నారా లోకేష్ ను అడగగా స్పందించిన ఆయన వెంటనే సుమారు 2 లక్షల 50 వేల రూపాయలతో జగ్జీవన్ రామ్ విగ్రహం చుట్టూ రెయిలింగ్, గ్రానైట్ ఫ్లోలింగ్ ఏర్పాటు చేయించారని తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులందరు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహా కమిటీ అధ్యక్షులు యోడ్లురి కోటేశ్వరరావు మాట్లాడుతూ... రెయిలింగ్, ఫ్లోరింగ్ ఏర్పాటు చేయించాలని లోకేష్‌ను అడిగితే ఏ మాత్రం ఆలోచించకుండా విగ్రహం చుట్టూ ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి దళితుల పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. దళితులకు ఇచ్చిన మాటను చేతల్లో చేసి చూపించారని కొనియాడారు. దళితుల అంతా ఏకమై నారా లోకేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మ సుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికల చిరంజీవి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబస్సు, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలిమెట్ల ప్రేమ్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, రాష్ట్ర పద్మశాలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిరువీధుల బాపణయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విలియమ్, నియోజకవర్గ టి.ఎన్.టి.యూ.సి కార్యదర్శి చందోలు కిరణ్, మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, మంగళగిరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిడ్ల సత్యానందం, ఈపూరి రవి, కట్టిపోగు వెంకయ్య, షేక్ హుస్సేన్, కొత్త శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ మినీ మేనిఫెస్టోతో ఇంటింటా సంక్షేమం

- రాష్ట్రంలో దోపిడి రాజ్యం పోవాలి.. పేదోడి రాజ్యం రావాలి
- పేదల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశంతోనే సాధ్యం
- పెదకూరపాడు టీడీపీ ఇన్‌చార్జి, టీడీపీ నేత కొమ్మాలపాటి శ్రీధర్



**పెదకూరపాడు (చైతన్యరథం)** : టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో ఇంటింటా సంక్షేమం జరుగుతుం దని, రాష్ట్రంలో దోపిడి రాజ్యం పోయి... పేదోడి రాజ్యం రావాలని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. గురువారం అచ్చంపేట మండల కేంద్రంలో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ప్రచార యాత్రలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం దోపిడి రాజ్యాంగ మారిందని, పేదవాడి రాజ్యం కోసం టీడీపీని గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం పేరుతో పది రూపాయాలు ఇచ్చి 90 రూపాయాలు కొట్టేస్తున్నారని మండిపడ్డారు. అధిక ధరలు, 45 రకాల పన్నులతో ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి త్రాగునీరు, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, పూర్ టూ రిచ్ పథకాలు అమలు చేస్తామన్నారు. పేదల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వగల నాయకుడు చంద్రబాబు అని తెలిపారు. పేదల బతుకు చిత్రం మారాలంటే జగన్‌రెడ్డి దోపిడి రాజ్యం పోయి దార్శినికుడి చంద్రన్న పరిపాలన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం

- బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట (చైతన్యరథం)** : నరసరావుపేట టీడీపీ కార్యాలయం లో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చదలవాడ మాట్లాడుతూ... కులం లేని సమాజ నిర్మాణ మే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ అని చదలవాడ తెలిపారు. పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు, ఉప ప్రధానిగా వ్యవహరించి పదవులకు వన్నె తెచ్చారని అన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన అల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతిరాల బాలు, గిద్దల వెంకటేశ్వర్లు, కొండపోగు సునీలు, మాతంగి బంగారం, మహేష్, మన్నన్ షరీఫ్, పులిమి రామిరెడ్డి, మాబు, నాగూర్, ఖాసీం, దుర్గా గణేష్, రమేష్, జల్లిపల్లి శేషమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ అధికారంలోకి వస్తేనే..

# రాష్ట్రంలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

▲ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో తెలుగు విద్యార్థి నాయకుల సమావేశం



**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున లభిస్తాయని, మహానాడు వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ఆరు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు విద్యార్థి నాయకులతో కోవెలమూడి రవీంద్ర గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ ప్రకటించిన "భవిష్యత్తుకు గ్యారంటీ" పథకాల్లో భాగమైన యువగళం నిధి ద్వారా నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతితో పాటు 20 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి వచ్చే కంపెనీల ద్వారా లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను విద్యార్థిలోకానికి తెలియచేయాలని కోరారు. గత నాలుగేళ్లలో విద్య వ్యవస్థ అస్థవ్యస్థంగా మారిందని, నాణ్యమైన విద్య కోసం సైతం పలువురు విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వలసపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్, హాస్టల్ వసతి, ఫీజురియంబర్స్‌మెంట్ వంటి పలు పథకాలు రద్దు చేయడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింహాద్రి కనకాచారి వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో విద్యార్థులకు సకాలంలో ఫీజులు, ఉపకారవేతనాలు అందుతా యన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత టీడీపీకి అండగా నిలిచి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మన్నవ వంశీకృష్ణ, రాయపాటి అమృతరావు, కుంచకర్ల ధర్మతేజ, జమ్ముల గణేష్, దొంత ప్రశాంత్ గౌడ్, కైలాష్ రెడ్డి, షేక్ మస్తాన్, నరేంద్ర రెడ్డి, నివాస్ తదితర నేతలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జగజ్జీవన్

▼ సత్తెనపల్లిలో నివాళులర్పించిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం) :** దేశ ప్రజల హితం కోసం తన జీవితాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప మహనీ యులు బాబూ జగజ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారా యణ పేర్కొన్నారు. గురువారం బబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించు కుని సత్తెనపల్లిలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడు తూ... ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాను భావుడని, ఆయన సేవలు చిరస్మ రణీయమని అన్నారు. ఆయన మా ర్గం ఎప్పటికీ అచరణీయమని అన్నారు. మంచి జాతీయ నాయకు డుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, అధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉపప్రధానికి ఘన నివాళులు



**తిరువూరు (చైతన్యరథం):** తిరువూరు నియోజకవర్గంలో ఫ్యాక్టరీ సెంటర్ నందు స్వాతంత్ర సమర యోధులు భారతదేశ దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 32 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమములో తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శావల దేవదత్, ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగినది. రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు, కృష్ణ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి పాల్గొనడం జరిగినది...అనంతరం జిల్లా పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి లిగొల్లమండల జెర్మియా (జిన్నా) పుట్టినరోజు కేక్ కట్ చేయడం జరిగినది.. ఈ కార్యక్రమములో వాసం మునియ్య, బొమ్మసాని ఉమా మహేష్, ఇంజమర్ల వాసు, కామాల రామారావు, ఎస్‌కె అబ్దుల్ హుస్సేన్ ,సింధు శ్రీను, అకుల ప్రసాద్, పర్వతం శ్రీనివాసరావు, మినుగు శ్రీనివాసరావు, మోదుగు వెంకటేశ్వరరావు, పగిడిపల్లి కిరణ్, మార్కండేశ్వర రావు, మోదుగు గోపి పగిడిపల్లి సూరి నకిరికంటే నాగు మధిర రోడ్ యూత్ ఇంకా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది..

# విజయ డెయిరీపై జగన్‌రెడ్డి కక్ష

- ▼ కమీషన్ల కోసం అమూల్‌పై అవాజ్య ప్రేమ
- ▼ రాష్ట్ర సహకార రంగాన్ని నాశనం చేసే హక్కు జగన్‌రెడ్డి ఎవరిచ్చారు?
- ▼ ప్రభుత్వంపై ఇన్‌చార్జి వర్లకుమార్ రాజా మండిపాటు



**పామర్రు (చైతన్యరథం) :** మన ఆస్తుల్ని, మన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన జగన్ రెడ్డి, మన రాష్ట్ర సంపదల్ని పొరుగు రాష్ట్రాలకు కట్టబెట్టడంపై అధిక శ్రద్ధ పెట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అధికారంలోకి వస్తే చిత్తూరు డైయిరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక కమిషన్ల కక్కుర్తితో విజయ డెయిరీని నిర్వీర్యం చేస్తూ అమూల్‌కు ఆస్తులు కట్టబెట్టడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.650 కోట్ల విలువైన విజయ డెయిరీ ఆస్తులు, 33 ఎకరాలు అమూల్‌కు ఎందుకు కట్టబెడుతున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హెరిటేజ్, సంగం డెయిరీలపై కక్ష సాధింపు కోసం, కర్ణాటక, తమిళనాడు వ్యతిరేకిస్తున్న అమూల్‌కు ఏపీలో రెడ్ కార్పెట్ వేస్తున్నారు. విజయ వద్దు అమూల్ ముద్దు అనే వ్యవహారం వెనుక కమిషన్ల కక్కుర్తి స్పష్టంగా కనిపిస్తోంది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా, చప్పిడి కిషోర్ , గ్రామ అధ్యక్షులు నాగన్న బోయిన గాంధీ, దగాని లెనిన్,సాయిల వాసు, నాగన బోయిన విజయ్, పునుకొల్లు కన్నా, బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు, సుభాష్, గ్రామస్థాయి నాయకులు,పాల్గొన్నారు.

చైతన్యరథం

# అరాచక శక్తుల్ని పెంచి పోషిస్తున్న జగన్‌రెడ్డి

- సోషల్ మీడియాలో వైసీపీ వికృత చేష్టలు
- బడుగు, బలహీన వర్గాలని భూతులతో కించపరుస్తున్న వైసీపీ సోషల్ మీడియా
- వైసీపీ సోషల్ మీడియా వికృతాన్ని నిరసిస్తూ తోట్లవల్లూరులో పంచ్ ప్రభాకర్ దిష్టి బొమ్మలు దగ్ధం



**పామర్రు (చైతన్యరథం) :** రాష్ట్రంలో జగన్ రెడ్డి సోషల్ మీడియా ముసుగులో అరాచక శక్తుల్ని పెంచి పోషిస్తున్నాడని, బడుగు బలహీన వర్గాల వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా తిట్టిస్తున్నాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కొడుకు సజ్జల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో పంచ్ ప్రభాకర్ లాంటి పోరంబోకుల్ని బీసీ ఎస్సీ ఎస్టీలపై ఉసిగొలుపుతున్నాడని, మరి ముఖ్యంగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు దళిత నాయకులు వర్ల రామయ్య మహాసేన రాజేష్‌లను అవమానకరంగా బూతులు తిట్టి మాట్లాడటం దళిత జాతికి జరిగిన అన్యాయమని పేర్కొన్నారు. బూతులు తిట్టి వారి మనోభావాల్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. జగన్‌రెడ్డి ప్రోత్సాహంతోనే పంచ్ ప్రభాకర్ లాంటి వ్యక్తులు అశ్లీలమైన వ్యాఖ్యానాలకు దిగుతున్నారు. పంచ్ ప్రభాకర్ జగన్‌రెడ్డి పెట్ డాగ్ అని అందరికీ తెలిసిందే.

దళితుల్ని దుర్భాషలాడే వ్యక్తులకు జగన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. ఇదేనా దళితులకు బడుగు బలహీన వర్గాలకు జగన్ రెడ్డి ఇచ్చే గౌరవం. సోషల్ మీడియా వేదికగా పంచ్ ప్రభాకర్ అనే వైసిపి నేత చేసిన వ్యాఖ్యల్ని నిరసిస్తూ తోట్లవల్లూరు దళితవాడ వద్ద పంచ్ ప్రభాకర్ బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నేక్కలపూడి మురళి బొడ్డు సుగుణాకర్‌రావు, పాముల శ్రీనివాసరావు, తోట సాయి, డొక్కు శివశంకర్, వల్లూరు రాంబాబు, వల్లూరు సుధీర్, అబ్బుల సలాం, ఈడుపుగంటి జాన్, నెంబర్ బుడే తట్టుకూరి, రమణ గొరిపర్తి, గోపయ్య, వల్లూరు రమేష్, ఈడుపుగంటి చిన్నారి, వల్లూరు కోటయ్య, వల్లూరు విజయ్, ఇదుపుగంటి క్రాంతి కుమార్, వుయ్యూరు సురేశ్, వల్లూరు ఏసు గురువిందపల్లి రాజేష్, చీలి నాని తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు కందుల కొండయ్య దొర

- కొండయ్య దొర 3వ వర్ధంతి సభలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



**కాకినాడ(చైతన్యరథం):** జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడానికి విశేష కృషి చేసిన కొండయ్య దొర ఇక్కడ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేత కందుల కొండయ్య దొర మూడవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మురారి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొండయ్య దొర విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం బ్రహ్మంగారి ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన కొండయ్య దొర విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.. 1991 ఉప ఎన్నికల్లో నాతో ప్రయాణం ప్రారంభించాడని ఒక రాష్ట్ర స్థాయి నాయకుడిగా తయారు చేశానని జగ్గంపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడానికి విశేష కృషి చేసిన కొండయ్య దొర ఇక్కడ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అందుకే విశ్వబ్రాహ్మణ సంఘం, బ్రహ్మంగారి మందిరం ఆవరణలో విగ్రహం పెట్టడం దైవాంశ సంభూతుడిగా కొనియాడారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడిగా రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్‌గా గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడిగా వైస్ ఎంపీపీగా అనేక పదవులు అలంకరించి పదవులకే వన్నెతెచ్చిన నాయకుడు కొండయ్య దొర అని అన్నారు. ఈ ప్రాంతంలో ఎవరికి ఆపదొచ్చినా నేనున్నానంటూ ఆదుకున్న వ్యక్తి కొండయ్య దొర మనకు దూరమై మూడు సంవత్సరాలు గడుస్తున్నా మన మధ్య ఉన్నట్టుగా ఉంటుందని ఆయన సేవలు మరువలేనివని అయన చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర , ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు, అడబాల వెంకటేశ్వరరావు, కొత్త కొండబాబు, కొత్త బైరవ కృష్ణ, కందుల కొండయ్య చౌదరి, దాపత్రి సీతారామయ్య, గోరజాల వెంకన్న దొర, గద్దె అబ్బన్న, ఉండవల్లి వీర్రాజు, ఎర్రం శెట్టి బాబ్జి, ఉండవల్లి బుల్లి రాజు, చంద్రాల మల్లేశ్వరరావు, చంద్రాల పెద్ద వెంకన్న దొర, చావా బుల్లిదొర, జాస్తి పల్లపురాజు, నిమ్మలపూడి రాంబాబు, ఉండవల్లి శ్రీను, దారా ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# మురికి కుపాలను తలపిస్తున్న గుంటూరు నగరం

- అధికారులపై మండిపడ్డ మహ్మద్ నసీర్ అహ్మద్



**గుంటూరు తూర్పు (చైతన్యరథం) :** నగరంలో చిన్నపాటి వర్షానికే రహదారులు చెరువుల్నీ తలపిస్తున్నాయని, నగర పరిధి లోని పలు వీధుల్లో మురుగు నీరు రోడ్లపైకి రావడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా... నగర పాలక సంస్థ కనీసం పట్టించుకోకపోవడం దారుణమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మహ్మద్ నసీర్ అహ్మద్ అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తూర్పు నియోజకవర్గం పట్నంబజార్ ప్రాంతం హజరు వారివీధి, సంగడిగుంట, కాబడి గూడెం ప్రాంతాల్లో నసీర్ పర్యటిందారు. కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరంలొ ఉన్న పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో వర్షాకాలం అపరిశుభ్రంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. ఎప్పుడు రద్దిగా ఉండే ప్రాంతాలను అధికారులు మురికి కూపాలుగా మార్చేస్తున్నారని మండిపడ్డారు. వర్షాకాలంలో కనీసం సైడ్ డ్రైన్లలోని పూడిక తీయకపోవడంతో చిన్నపాటి వర్షానికే మురుగు నీరు రోడ్లపైకి ప్రవహించడంతో ఆయా ప్రాంతాలన్నీ విపరీ తమైన దుర్గందంతో నిండిపోయాయన్నారు. నగర కార్పొరే షన్ అధికారుల నిర్లక్ష్యాన్ని వీడి పారిశుద్ధ్యంపై దృష్టి సారించా లని నసీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ వహీద్, బ్రహ్మ సాని శ్రీనివాస్,కొనకల్లా సత్యమ్, సురేష్‌తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట పట్టణంలో నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో 367వ రోజు నిర్విరామంగా కొనసాగిన అన్న క్యాంటీన్.

చైతన్యరథం

# పేదవాడి కడుపు నింపడమే లక్ష్యంగా..

# కుప్పంలో క్యాంటీన్ ఏర్పాటు

▼ వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టింది

▼ ఏడాది పాటు నిర్వహణకు టీడీపీ కువైట్ సభ్యుల సహకారం

**కువైట్ / కుప్పం (చైతన్యరథం) :** పేదల ఆకలి తీర్చేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో 2018, జూలైలో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. రూ.15కే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం లభించేలా పేదలకు తక్కువ ధరకే ఆహారం అందించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పూర్తిగా రద్దు చేసి పేదల కడుపు కొట్టింది. ఈ నేపథ్యం లో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ సభ్యులు కుప్పంలో అన్న క్యాంటీన్‌ను జూలై ఒకటి నుంచి ప్రారంభించారు.

ఒక ఏడాది పాటు ఈ కార్యక్రమ నిర్వహణకు పలువురు ఎన్ ఆర్ ఐ సభ్యులు చేయుత అందిస్తున్నారు. ఎన్నికల అనంతరం కూడా అన్న క్యాంటీన్ నిర్వహించేందు కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్.ఆర్.ఐ కువైట్ సభ్యులు రహమతుల్లా, మల్లి మరోతు, రెడ్డి మోహన్ రాచూరి, శ్రీనివాసరాజు వెలిగుండ్ల తదితరులు పేర్కొన్నారు.




# విద్యా దీవెనను దగా దీవెనగా మార్చిన జగన్‌రెడ్డి

▼ తిరుపతిలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

▼ ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ




**తిరుపతి (చైతన్యరథం) :** వైసీపీ నాలుగేళ్ల పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైందని, ఫౌండేషన్, ఫౌండేషన్‌ం, ప్రీ హైస్కూల్, హైస్కూల్ అంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాల విద్యను కుక్కలు చింపిన విస్తర చేశారని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మండిపడ్డారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు తిరుపతి ఎం.ఆర్‌పల్లి కూడలి నందు టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన బకాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్నమయ్య కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పాల్గొని ప్రసంగించారు. చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వగా జగన్ రెడ్డి 10.97 లక్షల మందికే కుందించారని, విద్యా దీవెనను విద్యార్థుల దగాగా మార్చారని మండి పడ్డారు. ఐదు లక్షల విద్యార్థుల భవిష్యత్‌ను కోత కోసి జగన్... ఈ పథకానికి సుమారు రూ.5 కోట్ల ప్రకటనలతో ప్రజా ధనం వృధా చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చేది గోరంత ప్రచారం కొండంతని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యలో నీతి ఆయోగ్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం చంద్రబాబు హయాంలో 3వ స్థానంలో ఉన్న రాష్ట్రం జగన్ మోహన్ రెడ్డి హయాంలో 19వ స్థానానికి దిగజారిందని టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఎయిడెడ్, అన్ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారని, దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈ పథకం లబ్ధి కలగడం లేదన్నారు. 2018-19లో చంద్రబాబు ప్రభుత్వం విద్యా రంగానికి రూ.19.341 కోట్లు ఖర్చు చేయగా... 2019-20లో రూ.19,961 కోట్లు మాత్రమే జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. విద్యార్థులకు టీడీపీ ప్రభుత్వం కన్నా వైసీపీ ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేయలేదన్నారు. పైగా ఖర్చు చేసిన దానిలో కూడా నాడు- నేడు పేరుతో విచ్చల విడిగా వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారు అని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చిన్నబాబు, పార్లమెంటు ఉపాధ్యక్షులు ముని శేఖర్ రాయల్, నగర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్కే, పరస బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షు లు కోబాకు లక్ష్మణ్, నాగేంద్రబాబు, బాలాజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్పవ్యక్తి జగ్జీవన్‌రామ్

▼ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు

▼ భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్

**పల్నాడు (చైతన్యరథం):** భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహ రించారని పల్నాడు టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ అన్నారు. బాబు జగజీవన్ రామ్ 37వ వర్ధంతి సంద ర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమా నికి పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరు కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ.. మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ బాబు జగ్జీవన రామ్ బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడ్డారని, ఉత్తమ రాజకీయవేత్తగా కొనసాగి, అందరి చేత ప్రశంసలు అందుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కుల కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూదోట అంటోనీ సునీల్ కుమార్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ జిల్లా యస్.సి. సెల్. ఉపాధ్యక్షులు జిపి.కుమార్, పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, జిల్లా టిడిపి కార్యనిర్వాక కార్యదర్శి కోసూరి వీరరాఘవులు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇంచార్జ్ సభ్యులు యస్.కె.జిలానిమాలిక్, టి.యన్.టి. యు.సి జిల్లా జనరల్ సెక్రెటరీ జే.చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెరికల రాయప్ప, గోపు వారి పాలెం తెలుగుదేశం పార్టీ సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్,కొండే పోగు సునీల్, కే మధు, జి సాల్మన్, గోపు వీరాంజనేయులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# గెహ్లాట్, పైలట్ మధ్య సయోధ్య కుదిరేనా

### ఎన్నికల వ్యూహంపై రాజస్థాన్ నేతలతో ఖర్గే, రాహుల్ చర్చలు

### కలిసి పని చేస్తామన్న నేతలు

జైపూర్: రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల కంటే తక్కువ సమయం ఉన్నందున, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య నాయకత్వ పోరుతో పోరాడుతోంది. కాంగ్రెస్ సీనియర్ నేతలు గురువారం సమావేశమై ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. అలాగే కొనసాగుతున్న నాయకత్వ వివాదాన్ని కూడా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో తనకు గౌరవమైన పాత్ర ఉండాలని పైలట్ కోరుకుంటున్నారు.మరో పక్క ముఖ్యమంత్రి గెహ్లాట్ అధికారాన్ని పంచుకోవడానికి ఇష్టపడటం లేదు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నేతలతో పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్,రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సుఖ్‌జీందర్ రంధావా పాల్గొన్నారు. గెహ్లోట్,పైలట్‌తో పాటు పీసీసీ చీఫ్ గోవింద్ సింగ్ దోతస్రా, ఇతర సీనియర్ రాజస్థాన్ కాంగ్రెస్‌నాయకులు కూడా హాజరయ్యారు. సమావేశం తరువాత చేసిన ట్వీట్‌లో, రాజస్థాన్‌లో కాంగ్రెస్ అవకాశాలపై ఖర్గే ఆశావాదాన్ని వ్యక్తం చేశారు, పార్టీ ఐకమత్యంగా ప్రజల మధ్యకు వెళ్తుంది అని పేర్కొన్నారు. మరో పక్క రాజస్థాన్ నేతలు గెహ్లాట్, పైలట్ కూడా ఈ సమావేశం అనంతరం మాట్లాడుతూ కలిసి పని చేసి విజయవ సాధిస్తామని చెప్పటం విశేషం. జస్థాన్ ఎన్నికలు కాంగ్రెస్‌కు చాలా కీలకం. ఎందుకంటే అధికారంలో ఉన్న పార్టీని ఇక్కడి ఓటర్లు రెండోసారి గెలిపించే ఆనవాయితీ లేదు. దానిని ఈ సారి తిరగరాయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ ఇద్దరు అగ్రనేతల మధ్య విభేదాలు పార్టీకి సమస్యగా మారాయి. దీంతో అంతర్గత సమస్యల పరిష్కారంపై పార్టీ అగ్ర నాయకత్వం దృష్టి సారించింది.

అనేక ప్రయత్నాల తర్వాత సయోధ్యపై అధిష్టానంలో ఆశలు చిగురిస్తున్నాయి. గెహ్లాట్, పైలట్ ఇద్దరూ గత మే నెలలో ఖర్గే, రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఆ సందర్భంగా గెహ్లాట్ , పైలట్ ఇద్దరితో అన్ని అంశాలపై కూలంకుషంగా చర్చించారు. పైలట్‌ను శాంతింపజేయడానికి ఉద్దేశించినట్లుగా, రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీక్‌లలో పాల్గొన్న వారికి శిక్షను పెంచే బిల్లును ప్రవేశపెట్టాలని రాజస్థాన్ ప్రభుత్వం యోచిస్తోందని గెహ్లాట్ ప్రకటించారు. పైలట్ చేస్తున్న డిమాండ్లలో ఇది కూడా ఒకటి కావటం గమనార్హం.

## మూత్ర విసర్జన బాధితుడి కాళ్లు కడిగిన ముఖ్యమంత్రి



భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపిన మూత్ర విసర్జన బాధితుడి కాళ్లను గురువారం ఆరాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ కడిగి, క్షమాపణలు కోరారు.కరౌండికి చెందిన 36ఏళ్ల గిరిజను డైన దస్మత్ రావత్‌పై ప్రవేశ్ శుక్లా అనే వ్యక్తి ఇటీవల మూత్ర విసర్జన చేసిన సంఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అతని కాళ్ళు కడిగి, అతనికి క్షమాపణలు చెప్పి, ఇక నుంచి అతను తన స్నేహితుడు అని చెప్పారు. దశమత్ రావత్ ఎలా జీవిస్తున్నాడు, అతని కుటుంబం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులా అని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చౌహాన్ ఆ ఫోటో లను ట్విట్టర్‌లో పంచుకున్నారు. దష్మత్ జీ, ఇది మీ బాధ ను పంచుకునే ప్రయత్నం, నేను కూడా క్షమాపణలు కోరుతున్నాను అని పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత, రావత్ మాట్లాడు తూ ఆయన నా కుటుంబానికి ఫోన్ చేసి, నా కుటుంబంతో మాట్లాడారని చెప్పారు. దస్మత్ రావత్‌పై మూత్ర విసర్జన చేస్తూ కెమెరాలో చిక్కు కున్న ప్రవేశ్ శుక్లా అనే వ్యక్తి ని మంగళవారం కఠినమైన జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు. ఆ వీడియోలో నేలపై కూర్చొ ని ఉన్న దస్మత్‌పై శుక్లా మూత్ర విసర్జన చేస్తూ సిగ రెట్ తాగుతున్నట్లు కనిపించింది. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో ఈ వీడియో రాజకీ య వివాదానికి ఆజ్యం పోసింది. శుక్లాకు రాష్ట్ర అధికార బీజేపీతో సంబంధం ఉందని, గిరిజనులను ఆ పార్టీ రక్షించ లేదని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపించింది.

### పశ్చిమ బెంగాల్ కొండ ప్రాంతాలు

## పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం



డార్జిలింగ్: పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర ప్రాంత కొండవాసులు ఈనెల 8న జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధమవుతున్నారు. 23ఏళ్ల తర్వాత ఈ ప్రాంత వాసులు పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. గత నెల రోజులుగా అభ్యర్థులు తమతమ ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు కాలి నడకన వెళ్లి వారితో సంప్రదాయ 'ఖాదా' (కండువా)తో స్వాగతం పలికి వారితో టీ తాగుతూ ప్రచారం సాగించారు.

గూర్ఖాలాండ్ రాష్ట్ర ఏర్పాటుకోసం గతంలో భారీ గా హింసాత్మక సంఘటనలు జరిగినప్పటికీ డార్జి లింగ్, కాలింపాంగ్ జిల్లాల్లో ఈ పంచీయతీ ఎన్నికల సీజన్‌లో ఇప్పటివరకు రాజకీయ హింసాత్మక సంఘ టనలుపెద్దగా జరగకపోవటం నాటు బాంబులమోత వినిపించలేదు. రోడ్లు, నీరు, విద్యుత్, ఉద్యోగాలు, టూరిజం, వ్యవసాయం అభివృద్ధి, టీ తోటలలో కనీస వేతనాలు కొండల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారం లో కీలకంగా ఉన్నాయి. రెండు దశాబ్దాల తర్వాత రెండంచెల పంచాయతీ ఎన్నికలు జరుగు తుండటం తో ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రతి సభలోనూ ఎన్నికలపై చర్చ జరుగుతోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ కూటమిలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో ఎన్నికల్లో పోటీ చేస్తుండటం రాజకీయ వేడి రేపుతోంది.



## బెంగళూరు ప్రతిపక్ష పార్టీల సమావేశానికి వెళతా: లాలూ

పాట్నా: ఈ నెల 17-18 తేదీల్లో జరిగే ప్రతిపక్ష పార్టీల మెగా సమావేశానికి బెంగళూరు వెళ్లనున్నట్లు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తెలిపారు. గురువారం ఢిల్లీకి వెళ్లే ముందు పాట్నా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన 2024లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రంగం సిద్ధం చేసేందుకు బెంగళూరు వెళతానని చెప్పారు. రక్తపరీక్షలతో సహా సాధారణ వైద్య పరీక్షల కోసం ఢిల్లీ వెళుతున్నాను.ఆ తర్వాత మళ్లీ పాట్నాకు వస్తాను, ఆపై ప్రతిపక్ష పార్టీల సమావేశానికి బెంగళూరు వెళతాను, మోదీని గద్దె దించేందుకు రంగం సిద్ధం చేశాను. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో మన ప్రభుత్వం వస్తుంది" అని అన్నారు. ప్రతిపక్ష పార్టీల మొదటి సమావేశం జూన్ 23న పాట్నాలో జరిగింది. రెండో సమావేశం బెంగళూరులో జరగనుంది.

### శివసేనలో ఎలాంటి గందరగోళం లేదు

ముంబై: మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేసే ప్రసక్తి రాదని శివసేన వర్గాలు స్పష్టం చేశాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) రెబల్ అజిత్ పవార్, ఆయన అనుచరులు ప్రభుత్వంలో చేరడంపై శివసేనలో ఎలాంటి గందరగోళం లేదని పార్టీ గురువారం తెలిపింది. ముఖ్యమంత్రి బుధవారం తన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసి, సాయంత్రం తన అధికారిక నివాసంలో అత్యవసరంగా పార్టీసమావేశాన్ని ఏర్పాటు చేయటంతో వచ్చిన ఊహాగానాలకు తెరదించుతూ గురువారం విలేకరుల సమావేశంలో పార్టీ నాయకుడు ఉదయ్ సమంత్ ఈ విషయం స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి గందరగోళం లేదన్నారు. మేం రాజీనామాలు ఇచ్చేవాళ్లం కాదు, తీసుకునేవాళ్లం. అందరినీ కలుపుకుని వెళుతూ ఓపిక పట్టడమే మా నాయకుడి లక్షణం అన్నారు. నిన్న ఎమ్మెల్యేలు, ఎంపీలంతా ఏకనాథ్ షిండేపై విశ్వాసం ప్రకటించారని సమంత్ చెప్పారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరంలేదు. ప్రస్తుత ప్రభుత్వానికి 200మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణ మెజారిటీ ఉందని సామంత్ జోడించారు.

చైతన్యరథం

# లోయలో పడ్డ బస్సు: 27 మంది మృతి



ఓక్సాకా: మెక్సికోలోని దక్షిణ రాష్ట్రమైన ఓక్సాకాలో బుధవారం ప్రయాణీకుల బస్సు పర్వత రహదారిపై నుండి లోయలోకి పడిపోవడంతో కనీసం 27 మంది మరణించారని పోలీసులు తెలిపారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, 27 మంది మరణించారు. గాయపడిన 17 మందిని వైద్య సంరక్షణ కోసం ఈ ప్రాంతంలోని వివిధ ఆసుపత్రులకు బదిలీ చేశారు.

ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించామని, సాంకేతిక లోపమే కారణమని ప్రాథమికంగా భావిస్తున్నామని అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కనీసం ఆరుగురు అపస్మారక స్థితిలో ఉన్నారు మరియు వారి పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక రవాణా సంస్థ నిర్వహించే బస్సు మంగళవారం రాత్రి రాజధాని మెక్సికో సిటీ నుండి బయలుదేరి శాంటియాగో డి యోసోండువా పట్టణానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వాహనం డ్రైవర్ బహుశా నియంత్రణ కోల్పోయి ఉండవచ్చునని, దురదృష్టవశాత్తు అది 80 అడుగుల కంటే ఎక్కువ లోతైన లోయలో పడిపోయింది అని అధికారులు తెలిపారు.

## ట్విట్టర్‌కు సవాల్‌గా

# థ్రెడ్స్

### గంటల్లోనే కోటికి పైగా వినియోగదారులు

వాషింగ్టన్: ట్విటర్‌కు పోటీగా మెటా సంస్థ తీసుకొచ్చిన థ్రెడ్స్ సోషల్ మీడియా అకౌంట్‌కు గంటల్లోనే కోటికి పైగా వినియోగదారులు నమోదయ్యారు. థ్రెడ్స్ ప్రారంభించిన మొదటి కొన్ని గంటల్లోనే కోటికి పైగా ప్రజలు సైన్ అప్ చేశారని ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ గురువారం తెలిపారు. ఎలోన్ మస్క్ యాజమాన్యంలోని ట్విట్టర్‌కు థ్రెడ్స్ అతిపెద్ద సవాలుగా నిలుస్తోంది. థ్రెడ్స్ యాప్ బుధవారం నాడు అందుబాటులోకి వచ్చింది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో ఇది అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతానికి ప్రకటనలు లేకుండా రన్ అవుతోంది.

ఏడు గంటల్లోనే కోటి మంది సైన్ అప్ చేశారని జుకర్‌బర్గ్ తన అధికారిక థ్రెడ్స్ ఖాతాలో గురువారం పోస్ట్ చేశారు.

జెన్నిఫర్ లోపెజ్, షకీరా, హ్యూ జాక్‌మన్ వంటి ప్రముఖులకు, అలాగే ది వాషింగ్టన్ పోస్ట్, ది ఎకనామిస్ట్ వంటి మీడియా అవుట్ లెట్‌లకు ఖాతాలు ఇప్పటికే యాక్టివ్‌గా ఉన్నాయన్నారు.

## విషవాయువు లీకై

# 6 మంది మృతి

జోహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలో ఒక పునరావాస కాలనీలో విషవాయువు లీకైన ప్రమాదంలో కనీసం 16 మంది మరణించారు. ప్రావిన్షియల్ ప్రభుత్వ అధిపతి తెలిపారు. జోహన్నెస్‌బర్గ్ నగరానికి తూర్పున ఉన్న బోక్స్‌బర్గ్ సమీపంలో బుధవారం జరిగిన ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోంది. లీక్ ఎలా జరిగిందో అధికారులు చెప్పటం లేదు. అక్రమ మైనింగ్‌తో ఈ ప్రమాదానికి సంబంధం ఉండొచ్చని మీడియా పేర్కొంది. బాధితుల మృతదేహాలు ఆ ప్రాంతంలో చెల్లాచెదురుగా ఉన్నాయి.

## ఆర్మీ హెడ్ క్వార్టర్స్‌పై దాడిలో ఇమ్రాన్‌పై ఆరు కేసులు

ఇస్లామాబాద్: గత మే 9న రావల్పిండిలోని పాక్ ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్ (జిహెచ్‌క్యూ)పై దాడి చేసినందుకు గాను పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై కఠిన ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఆరు కేసులు నమోదుచేసినట్టు స్థానిక మీడియా తెలిపింది. పాకిస్తాన్-తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు, మే 9న రావల్పిండిలోని ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్ గేట్లను విరగ్గొట్టి దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. సైనిక స్థావరాలపై దాడులు, మెట్రో స్టేషన్‌లో కాల్పుల ఘటనతో సహా అన్ని కేసులను జాయింట్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లు దర్యాప్తు చేస్తున్నాయని పాకిస్తాన్ జియో న్యూస్ వర్గాలు తెలిపాయి. 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై మే 9న మూడు కేసులు, మిగిలిన మూడు మే 10న ఉగ్రవాద నిరోధక చట్టం కింద నమోదయ్యాయని జియో న్యూస్‌కి వర్గాలు తెలిపాయి. అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌ని ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణలో నాటకీయంగా అరెస్టు చేయడంతో మే 9న దేశవ్యాప్తంగా హింస



చెలరేగడంతో ఇమ్రాన్ ఖాన్ పార్టీ తీవ్ర గందరగోళంలో పడింది. గత ఏడాది ఏప్రిల్‌లో పదవీచ్యుతుడైనప్పటి నుంచి ఇమ్రాన్ ఖాన్ దేశవ్యాప్తంగా 150 కేసులను ఎదుర్కొంటున్నారు.

## అమెరికా నుండి ఉక్రెయిన్‌కు అత్యధిక సాయం

### పెరిగిన ట్యాంకుల సంఖ్య



కీవ్: రష్యాతో యుద్ధం మొదలయిన తరువాత గత 16 నెలల్లో అమెరికా దాదాపు 7000 కోట్ల యూరోలకు పైగా విలువ చేసే సైనిక, ఆర్థిక, మానవతా సాయం చేసింది. జర్మనీకి చెందిన కీల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ ఎకానమీ గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. జర్మనీ 1800 కోట్ల యూరోలకు పైగా సాయంతో రెండో స్థానంలో ఉంది. 1074 కోట్ల యూరోల సాయంతో మూడవ స్థానంలో యునైటెడ్ కింగ్‌డమ్ ఉంది. యూరప్, అమెరికా తరువాత అతిపెద్ద దాత జపాన్.


ఈ దేశం ఉక్రెయిన్‌కు 662 కోట్ల యూరోల సాయం చేసింది. మూడు బాల్టిక్ రాష్ట్రాలు ఎస్టోనియా, లాట్వియా మరియు లిథువేనియాలు తమ స్థూల దేశీయోత్పత్తిలో చాలా పెద్ద వాటాను తోటి మాజీ సోవియట్ దేశం ఉక్రెయిన్‌కు కేటాయించాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి ఉక్రెయిన్‌కు అందిన ట్యాంకుల సంఖ్య భారీగానే ఉంది. 471కొత్త ట్యాంకులు రాగా, ఇంకా 286 రావాల్సి ఉందని చెప్పారు. రష్యా ట్యాంక్‌ల బలం సగానికి తగ్గింది.

# జగన్ పాలనే పోలవరానికి శాపం



- గైడ్ బండ్ కుంగుబాటుపై విచారణకు మరో కమిటీ వేసిన కేంద్రం
- కాంట్రాక్టు సంస్థను మార్చొద్దని ఎందరు చెప్పినా జగన్ వినలేదు
- రివర్స్ టెండరంటూ కాలయాపన చేశాడు
- 2030కైనా పోలవరం పూర్తి అవుతుందా లేదా అని ఆందోళన





## పోలవరం.. గరంగరం

- గైడ్‌బండ్ కుంగడానికి బాధ్యులెవరో తేల్చలేదా?
- కేంద్ర జల్‌శక్తి మంత్రి షెకావత్ ఆగ్రహం
- లోపాలు తేల్చేందుకు, బాధ్యుల్ని గుర్తించేందుకు వెదిరె శ్రీరామ్ నేతృత్వంలో మరో కమిటీ
- భాగస్వాములందరితో ఆదివారం దిల్లీలో భేటీ

ఈనాడు, అమరావతి: పోలవరం ప్రాజెక్టులో కీలకమైన గైడ్‌బండ్ కుంగిన అంశంపై దిల్లీలో వాడీవేడి చర్చ జరిగింది. ప్రాజెక్టులో స్పిల్‌వే రక్షణ కోసం నిర్మించిన గైడ్‌బండ్ కుంగిన ఘటనకు బాధ్యులు ఎవరో తేల్చారా అని కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ నేరుగా ప్రశ్నించారు. ఎవరూ సరైన

నుంచి రాష్ట్ర జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి, పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవో, డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్, సీఎస్ఎంఆర్ఎస్, వ్యాప్కోస్.. ఇలా అన్ని కీలక భాగస్వాముల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పోలవరం ప్రాజెక్టులో గైడ్‌బండ్ కుంగిన అంశంలో నిజనిర్ధారణ కమిటీ నివేదిక ఇంతవరకు ఖరారు కాలేదు. ఆ కమిటీ నివేదిక కూడా సమగ్రంగా లేకపోవడంతో అందులోని అంశాలపై కూడా కొందరు పెద్దలు అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిసింది. ఈ కారణంగానే నివేదికకు తుది రూపు ఇవ్వడం ఆలస్యమవు

